www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 22 మార్చి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 366 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI




ఈడీ అరెస్ట్ ను సవాల్ చేసిన ఎమ్మెల్సీ

## కవితకు కోర్టు షాక్!!



● 2లో

# ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్ట్..



లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల అరెస్ట్ అయ్యారు. ఈడీ అధికారులు ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. తన ఇంటి నుంచి ఆయన ఈడీ కార్యాలయానికి తరలిస్తున్నారు. ఈ సందర్భంగా ఆప్ కార్యకర్తలు అడ్డుకోబోగా.. పోలీసులు వారిని చెదరగొట్టారు.ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో గురువారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఇప్పటికే అనేక దఫాలుగా నోటీసులు పంపినా స్పందించిన సీఎం కేజ్రీవాల్‌ను ఈడీ అధికారులు అరెస్ట్ చేశారు. గురువారం సాయంత్రం సెర్చ్ వారెంట్‌తో సీఎం కేజ్రీవాల్ ఇంటికి వచ్చిన ఈడీ అధికారులు.. విచారణ అనంతరం ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. రేపు (శుక్రవారం) ఆయనను కోర్టులో ప్రవేశపెట్టనున్నారు.

కాగా కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేస్తారనే ప్రచారం మొదటి నుంచీ జరిగింది. అందరూ అనుకున్నట్లుగానే ఆయన్ను అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అంతకంటే ముందు.. శాంతిభద్రత సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు కేజ్రీవాల్ ఇంటి వద్ద, ఈడీ కార్యాలయం వద్ద కేంద్ర భద్రతా బలగాలను భారీగా మోహరించారు. ఆప్ నేతలు, కార్యకర్తలు కేజ్రీవాల్ ఇంటి వద్దకు వచ్చినా.. వారందరినీ నిలువరించారు భద్రతా సిబ్బంది.

# కాంగ్రెస్ రెండో జాబితా విడుదల..

## మల్కాజ్‌గిరి నియోజకవర్గం నుంచి పోటీలో ఎవరంటే..?

**హైదరాబాద్, మార్చి 21 (అక్షరం న్యూస్)**
లోక్‌సభ ఎన్నికల కోసం ఏఐసీసీ అభ్యర్థులను ప్రకటించింది. రెండో జాబితాలో ఐదు పార్లమెంట్ నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. పెద్దపల్లి (ఎస్సీ) గడ్డం వంశీకృష్ణ, మల్కాజ్‌గిరి స్థానానికి సునీత మహేందర్‌రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవేళ్ల నుంచి రంజిత్‌రెడ్డి, నాగర్ కర్నూల్ నుంచి మల్లు రవి పేర్లను కాంగ్రెస్ అధిష్ఠానం ఖరారు చేసింది. తొలి జాబితాలో నాలుగు నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించిన విషయం తెలిసిందే. జహీరాబాద్ నుంచి సురేష్ షెట్కార్, నల్గొండ నుంచి కుందూర్ రఘువీర్, మహబూబ్‌నగర్ చల్లా వంశీచందర్, మహబూబాబాద్ (ఎస్టీ) బలరాం నాయక్‌ను అభ్యర్థులుగా ప్రకటించింది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఇప్పటి వరకు కాంగ్రెస్ 8 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. కరీంనగర్, ఖమ్మం, మెదక్, వరంగల్, భువనగిరి, ఆదిలాబాద్, నిజామాబాద్, హైదరాబాద్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.



# మల్కాజిగిరిలో కాంగ్రెస్ జండా ఎగరాల్సిందే



## సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి 21 (అక్షరం న్యూస్)**

తాను సీఎం కుర్చీలో కూర్చోవడానికి మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలే కారణమన్నారు పిసిసి తెలంగాణ చీఫ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. నాడు కొందరు నాయకులు అమ్ముడుపోయినా కార్యకర్తలు భుజాలపై జెండా మోసి తనను ఎంపీగా గెలిపించారని గుర్తుచేశారు. మల్కాజిగిరి నేతలతో రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2,964 బూత్‌లలో ప్రతీ బూత్‌లో ఒక సైనికుడిలా కార్యకర్తలు పనిచేశారని అన్నారు. దేశంలోనే అతిపెద్ద లోక్ సభ స్థానం మల్కాజిగిరి అని.. మల్కాజిగిరి గెలుపు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగేలా చేసిందని తెలిపారు. కేసీఆర్ పతనం 2019 మల్కాజిగిరి పార్లమెంట్ నుంచే మొదలైందని అన్నారు.కాగా, తెలంగాణ రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా మల్కాజిగిరిలో పరిధిలో మాత్రం ఆశించిన ఫలితాలు రాలేదని గుర్తుచేశారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కనీసం నాలుగు స్థానాలు గెలిస్తే అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉండేది అన్నారు. అందుకే మల్కాజిగిరి లోక్ సభ స్థానంలో కాంగ్రెస్ జెండా ఎగరాలి..

➤ మిగతా 2లో..

# ఎకరానికి 15000

**రాళ్లవాన నష్టానికి పరిహారం అందజేస్తాం**
**ఆందోళన వద్దు.. ప్రభుత్వం ఆదుకుంటుంది**
**ఒకేదఫాలో రూ.2 లక్షల రుణమాఫీకి యోచన**
**రైతులకు మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ**
**అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటల పరిశీలన**



# మేం గేట్లు తెరిస్తే.. వరదే

**త్వరలో రెవెన్యూపై వైట్ పేపర్**
**ధరణి ఆ సర్కారు సీక్రెట్ సంస్థ**
**సీఎం వెంట ఉంటే.. నెంబర్ టూ ఎలా?**
**తాగునీటి సమస్యపైనే ప్రత్యేక దృష్టి**
**మిషన్ భగరీథను మరింత మెరుగు పర్చుతాం**
**మంత్రి పొంగులేని శ్రీనివాసరెడ్డి**



**హైదరాబాద్, మార్చి 21 (అక్షరం న్యూస్)**
మేం ఇంకా గేట్లు తెరవలేదు, తెరిస్తే వరద వస్తుంది అని మంత్రి పొంగులేని శ్రీనివాసరెడ్డి అన్నారు. ఖమ్మంలో విలేఖరులతో మాట్లాడుతూ, త్వరలో రెవెన్యూ శాఖపై వైట్ పేపర్ విడుదల చేస్తాం, కమిటీ సూచనల మేరకు నిర్ణయం తీసుకుంటాం, సీఎం అయ్యే స్థాయి నాకు లేదు, అది బేస్ లెస్ వాదన, ఆశలకు కూడా ఒక హద్దు ఉంటుందని అన్నారు. ప్రస్తుతం తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించామని, మిషన్ భగీరథ అద్భుతమైనదని, ఇంకా మెరుగుపరిచే దిశగా చర్యలు చేపడుతామని పొంగులేటి అన్నారు.

అందుబాటులో ఉన్న జలవనరులు పరిగణనలోకి తీసుకుని , తెలంగాణను మోడల్ స్టేట్ గా తీర్చిదిద్దుతాం అన్నారు.

➤ మిగతా 2లో..

# పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు

## సీఎస్ శాంతి కుమారి



**హైదరాబాద్, మార్చి 21 (అక్షరం న్యూస్)**
లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి సమర్థవంతంగా అమలు చేయడానికి వివిధ శాఖలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పేర్కొన్నారు. ఎన్నికల కోడ్? అమలుపై గురువారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. పోలీస్, ఎక్సయిజ్, వాణిజ్య పన్నులు, అటవీ, రెవెన్యూ, రవాణా తదితర శాఖల ఉన్నతాధికారులు

➤ మిగతా 2లో..

# పకడ్బందీగా ఎన్నికల కోడ్ అమలు

సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ%ఞా% రాష్ట్రంలో ఇటీవల జరిగిన శాసన సభ ఎన్నికల్లో ఏవిధంగానైతే పనిచేశారో అదే స్ఫూర్తితో రానున్న లోక్ సభ ఎన్నికల్లోనూ విధులు నిర్వర్తించాలని సూచించారు.

సరిహద్దుల్లో చెక్‌పోస్టులు

రాష్ట్రంలో సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్ గఢ్ సరిహద్దులలో ప్రత్యేకంగా చెక్ పోస్టులను ఏర్పాటు చేయాలని సూచించారు. అంతేకాకుండా చెక్ పోస్టుల వద్ద పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే వివిధ శాఖల ల ద్వారా చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వెల్లడించారు. వీటిలో పోలీస్ శాఖ ద్వారా 444 చెక్ పోస్టులుండగా, 9 అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్ లున్నాయని అన్నారు. ఇప్పటివరకు పోలీస్ శాఖ ద్వారా పదికోట్ల రూపాయలను స్వాధీన పర్చుకోవడంతోపాటు లైసెన్స్ లేని ఆయుధాలు, పేలుడు పదార్థాలు, జిలెటిన్ స్టిక్స్, బంగారాన్ని కూడా స్వాధీన పర్చుకున్నామని తెలిపారు. రవాణా శాఖ ద్వారా 15 చెక్ పోస్టులు, 52 ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలను ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ చెక్ పోస్టులు 24 గంటలు పనిచేస్తాయని తెలిపారు. రవాణా శాఖ బృందాలు జరిపిన తనిఖీ లలో రూ. 34 .31 లక్షలను స్వాధీన పర్చుకున్నారని అన్నారు. వాణిజ్య పన్నుల శాఖ ద్వారా 16 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులను ఏర్పాటు చేయడం తోపాటు 31 స్ట్రాటెజిక్ పాయింట్లపై ప్రత్యేక నిఘా పెట్టామన్నారు.

మద్యం రవాణాపై నిఘా

ఎక్సయిజ్ శాఖ ద్వారా 21 అంతర్ రాష్ట్ర చెక్ పోస్టులు, ఆరు మొబైల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేయడంతో పాటు, అక్రమ మద్యం తయారీకి అవకాశం ఉన్న ఎనిమిది జిల్లాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి సారించామని సీఎస్ తెలిపారు. మద్యం అక్రమ రవాణా కు అవకాశమున్న అయిదు రైలు మార్గాలను గుర్తించి వాటి నిరోధానికి ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఇప్పటివరకు రూ. 50 లక్షల విలువైన మద్యాన్ని స్వాధీన పరుచుకున్నామని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని డిస్టిలరీలపై ప్రత్యేక నిఘా ఉంచామని, సీసీ టీవీలను ఏర్పాటు చేసి డిస్టిలరీస్ ద్వారా మద్యం సరఫరాను పర్యవేక్షిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ లోని పోలీస్ శాఖకు చెందిన పోలీస్ కమాండ్ కంట్రోల్ కేంద్రం నుండి కూడా మద్యం రవాణాపై సీసీ టీవీ ల ద్వారా పర్యవేక్షించాలని ఆదేశించినట్టు తెలిపారు. అటవీ శాఖ ద్వారా కూడా 65 చెక్ పోస్టులు ఏర్పాటు కాగా దీనిలో 18 అంతర్ రాష్ట్ర చెక్ పోష్టులునున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ని పటిష్టంగా అమలుచేయడానికి అన్ని ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని శాంతి కుమారి తెలిపారు.

సమావేశంలో డీజీపీ రవీ గుప్తా, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సునీల్ శర్మ, పీసీసీఎఫ్ దొబ్రియల్, హోం శాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, అడిషనల్ డీజీ ఎస్.కె. జైన్, రవాణా శాఖ కార్యదర్శి శ్రీనివాస రాజు, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్ టీ.కె. శ్రీదేవి, ఎక్సయిజ్ శాఖ కమిషనర్ శ్రీధర్, సమాచార పౌరసంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# ఎకరానికి 15000

దోమకొండ, మార్చి 21:

అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులు ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు హామీ ఇచ్చారు. ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు పరిహారం ఇస్తామని ప్రకటించారు. కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో ఇటీవల కురిసిన అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను జూపల్లి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పంట నష్టం వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులు అధైర్యపడొద్దని, జరిగిన నష్టంపై సర్వే పూర్తి కాగానే ప్రభుత్వం ఎకరాకు రూ.10 వేల చొప్పున పరిహారం ఇచ్చి ఆదుకుంటుందని చెప్పారు. 69 లక్షల రైతులకు గాను 58 లక్షల మంది రైతులకు ఇప్పటివరకు రైతు భరోసా పథకం కింద వారి ఖాతాల్లో డబ్బులు జమ చేశామని వివరించారు.
మిగతా రైతులకు రానున్న రోజుల్లో నగదు బదిలీ చేస్తామని వెల్లడించారు. రైతులు సాగుచేసే పంటలకు ప్రభుత్వం బీమా సౌకర్యం కల్పించే ఏర్పాటు చేస్తుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.2 లక్షల రుణమాఫీ ఒకేదఫాలో పూర్తి చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. ఆయన వెంట నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, మాజీ ఎంపీ సురేశ్ షెట్కార్, మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్‌రెడ్డి ఉన్నారు.

## ఈడీ అరెస్ట్ ను సవాల్ చేసిన ఎమ్మెల్సీ కవితకు కోర్టు షాక్!!

దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు బీఆర్ఎస్ పార్టీని టెన్షన్ పెడుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్ట్ చేసిన ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు కవితను అదుపులోకి తీసుకొని విచారణ జరుపుతున్నారు. ప్రస్తుతం కవిత ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారుల కస్టడీలో విచారణను ఎదుర్కొంటున్నారు.ఇదిలా ఉంటే తన అరెస్ట్ అక్రమమని, న్యాయపోరాటం చేస్తానని పదేపదే ఎమ్మెల్సీ కవిత చెప్పిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆమె ఈడి అధికారులు తనను అక్రమంగా అరెస్టు చేశారని, సరైన రూల్స్ పాటించలేదని కవిత హౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దీంతో కవిత పిటిషన్ పై విచారణ జరిపిన కోర్టు, కవిత వాదనను కొట్టివేశారు.

**సీఎం హోదాలో అరెస్టయిన తొలి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల**

**"!సీఎం హోదాలో అరెస్టయిన తొలి ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్!**

ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు పి ఎం ఎల్ ఏ చట్టంలోని సెక్షన్ 19ను పాటించారని హౌస్ అవెన్యూ కోర్టు న్యాయమూర్తి నాగ్ పాల్ తీర్పు ఇచ్చినట్టు సమాచారం. అలాగే కవితను సూర్యాస్తమయానికి ముందే అరెస్టు చేయడంతో పాటు 24 గంటల్లోపు న్యాయస్థానం ముందు హాజరు పరిచారని న్యాయస్థానం వెల్లడించింది.ఇదిలా ఉంటే ఈడీ అరెస్ట్ ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించిన కవిత సోమవారం నాడు రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇక ఈ పిటిషన్ పై రేపు విచారణ జరగనుంది. ట్రాన్సిట్ రిమాండ్ వారెంట్ లేకుండానే ఈడి అధికారులు తనను అరెస్ట్ చేశారని పిటిషన్ లో పేర్కొన్నారు. గతంలో తాను సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ పై తుది తీర్పు రాకుండానే ఈడీ అరెస్టు చేసిందని కవిత తన పిటిషన్ లో పేర్కొన్నారు.
ఈడి చర్యలు చట్ట విరుద్ధంగా ఉన్నాయని, ఈ కేసుకు సంబంధించి తన అరెస్టు, రిమాండ్ ఉత్తర్వులను రద్దు చేయాలని ఎమ్మెల్సీ కవిత కోరారు. శుక్రవారం నాడు ఈ కేసు సుప్రీం ధర్మాసనం ముందుకు రానున్న నేపథ్యంలో, సుప్రీంకోర్టు దీనిపై ఏం తీర్పు ఇస్తుంది అనేది అందరిలోనూ ఉత్కంఠగా మారింది.

# ఎన్నికల తర్వాతే ఎల్ఆర్ఎస్!

**నాలుగేళ్ల నిరీక్షణకు తెర దించుతూ నెల క్రితం ప్రకటన**

**పెండింగ్‌లో 25.44 లక్షల దరఖాస్తులు.. 31 వరకు గడువు**

**జూన్ 4న ఎన్నికల ఫలితాల తర్వాతే ఎల్ఆర్ఎస్‌పై నిర్ణయం**

**హైదరాబాద్, మార్చి21 (అక్షరం న్యూస్):**

లేఅవుట్ క్రమబద్ధీకరణ ప్రక్రియ మరో మూడు నెలలకు వాయిదా పడింది. ప్రభుత్వ నిర్ణయం కోసం దరఖాస్తుదారులు నిరీక్షిస్తున్న తరుణంలో మార్చి 31లోపు రెగ్యులరైజ్ చేస్తామని నెల క్రితం సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. అధికారులు పాత విధానాల్లో మార్పులు, చేర్పులు చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. ఎల్ఆర్ఎస్ కోసం ఇచ్చిన గడువుకు పది రోజులే మిగిలి ఉండటం, దీనిపై విధివిధానాలకు సంబంధించిన ఉత్తర్వులు వెలువడకపోవడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ లోపే ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పూర్తిగా పక్కన పెట్టేశారు. ఎన్నికల ఫలితాలు జూన్ 4న ఉండటంతో ఆ తర్వాతే ఈ అంశంపై ప్రభుత్వం దృష్టిసారించనుందని అధికారులు తెలిపారు.

కనీసం నెల రోజుల ప్రక్రియ

ఎల్ఆర్ఎస్ ప్రక్రియ ముందుకు సాగాలంటే మూడు దశల్లో పని చేయాల్సి ఉంటుంది. తొలుత దరఖాస్తులను పరిశీలించాలి. అనంతరం ఆ దరఖాస్తుల్లోని కొలతల పరిశీలనకు క్షేత్ర స్థాయి పర్యటన చేస్తారు. అన్నీ నిర్ధారించుకున్న తర్వాత నిబంధనల ప్రకారం దరఖాస్తుదారు చెల్లించాల్సిన ఫీజును నిర్ణయిస్తారు. ఆ మేరకు దరఖాస్తుదారులకు నోటీసులు పంపుతారు. ఈ నోటీసులను మునిసిపాలిటీలో అయితే అక్కడి అధికారులు, గ్రామ పంచాయతీల్లో అయితే పంచాయతీ కార్యదర్శులు ఇవ్వాల్సి ఉంటుంది. ఇలా నోటీసులు ఇచ్చేందుకు కనీసం 15 నుంచి 20 రోజుల సమయం పడుతుంది. అదే సమయంలో ఆ నోటీసుల ప్రకారం ఫీజు చెల్లించేందుకు దరఖాస్తుదారులకు కొంత సమయమివ్వాలి. ఇది కూడా కనీసం 15 రోజులు ఉంటుంది. అంటే నోటీసులివ్వడం, అందులో పేర్కొన్న ఫీజులు లబ్ధిదారులు చెల్లించడానికి కనీసం నెల రోజుల సమయం కావాలి. ఇది ఇంకా పెరిగే అవకాశం కూడా ఉంటుంది. ఫీజు చెల్లింపు ప్రక్రియ పూర్తయిన కొన్ని రోజుల్లో ఎల్ఆర్ఎస్ చేసుకున్నట్లుగా ధ్రువీకరణ పత్రం ఇస్తారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో ఈ ప్రక్రియ ముందుకు వెళ్లే పరిస్థితి లేదు. అందువల్ల లోక్‌సభ ఎన్నికలు పూర్తయ్యాక ఈ పక్రియను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఫిబ్రవరి 26న సీఎం ప్రకటన చేసినప్పటికీ.. తక్కువ వ్యవధిలో ఈ ప్రక్రియ పూర్తి చేయాలంటే వీలుకాని పరిస్థితి. దీంతో గతంలో విడుదల చేసిన మార్గదర్శకాలను మార్చాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకోసం గత మార్గదర్శకాలను కుదిస్తూ ముసాయిదా ప్రభుత్వానికి పంపారు. దీనిపై ఉత్తర్వులు ఇవ్వడంలో జాప్యం జరిగింది. దీంతో ఈ ప్రక్రియను తొలుత ప్రకటించినట్లు మార్చి




31లోపు పూర్తి చేయడానికి వీలుకాదని ప్రభుత్వం భావించి ఎన్నికల తర్వాత ఎల్ఆర్ఎస్ ప్రక్రియను పూర్తి చేసేలా సన్నాహాలు చేస్తోంది.

2020 నుంచి నిరీక్షణ

బీఆర్ఎస్ హయాంలో 2020లో ఎల్ఆర్ఎస్ కోసం దరఖాస్తులను ఆహ్వానించారు. అప్పటి నుంచి నాలుగేళ్లుగా దరఖాస్తుదారులు నిరీక్షిస్తున్నారు. ఎల్ఆర్ఎసకు సంబంధించి కొంత మంది సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ కేసుల వల్ల న్యాయపరమైన చిక్కులు కూడా ఉన్నాయి. విధానాల రూపకల్పన, న్యాయపరమైన ఇబ్బందులన్నీ పరిశీలించి జూన్‌లో ఎల్ఆర్ఎసపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించే అవకాశం ఉందని ఓ ఉన్నతాధికారి 'ఆంధ్రజ్యోతి'కి వివరించారు. రాష్ట్రంలో లేఅవుట్‌ల క్రమబద్ధీకరణ పథకం(లేఅవుట్‌రెగ్యులైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద 2020లో వచ్చిన దర ఖాస్తులపై సీఎం రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 26న క్రమబద్ధీకరణకు అనుమతిస్తూ ప్రకటన చేశారు. ఈ ప్రక్రియను పూర్తి చేయాలని మున్సిపల్, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులను ఆదేశించారు. 2020 ఆగస్టు 31 నుంచి అక్టోబరు 31 వరకు రెండు నెలల పాటు గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను స్వీకరించింది. రాష్ట్రంలోని అన్నీ పంచాయతీలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల నుంచి దాదాపు 25.44 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. 13 కార్పొరేషన్ల నుంచి 4.13 లక్షలు, 129 మునిసిపాలిటీల నుంచి 10.54 లక్షలు, పంచాయతీల్లో 10.76 లక్షల దరఖాస్తులు అందాయి.

## హైకోర్టులో ప్రణీత్‌రావుకు చుక్కెదురు

**హైదరాబాద్, మార్చి21 (అక్షరం న్యూస్):**

తెలంగాణలో ఎస్ఐబీ డీఎస్పీ ప్రణీత్ రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రణీత్ రావు వేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. దీంతో, ఆయనకు బిగ్ షాక్ తగిలినట్టైంది. కాగా, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం తన విచారణ జరగడం లేదంటూ మాజీ డీఎస్పీ ప్రణీత్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై నిన్న(బుధవారం) వాదనలు ముగిశాయి. ఈ పిటిషన్‌పై ఇవాళ తీర్పు వెల్లడించాల్సి ఉండగా.. గురువారం ప్రణీత్ రావు వేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. ఈ సందర్భంగా కిందిస్థాయి కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది.



## సిటీలో 144 : సీపీ కొత్తకోట

**హైదరాబాద్, మార్చి21 (అక్షరం న్యూస్):**

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో నగరంలో 144 సెక్షన్‌ను విధిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా లైసెన్స్ ఆయుధాలు తీసుకెళ్లడం, కొత్త లైసెన్స్ జారీ చేయడం, ఎన్నికల్లో అభ్యర్థులకు మద్దతుగా ఆయుధాలను చూపించడం వంటి వాటిపై నిషేధం విధిస్తునట్లు తెలిపారు. ఆయుధ లైసెన్స్ దారులు లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటించాలని నగర పోలీస్ కమిషనర్ తెలిపారు.
నగరంలో శాంతి, సమరస్యాలను కాపాడటంలో భాగంగా అన్ని అంశాలను స్క్రీనింగ్ కమిటీ పరిశీలిస్తుందన్నారు. నిబంధనల మేరకు ఆయుధాలను డిపాజిట్ చేయాలని సూచించారు. తిరిగి ఆ ఆయుధాలను జూన్ 6వ తేదీ తరువాతే తీసుకోవాలన్నారు. స్క్రీనింగ్ కమిటీ ఆదేశాలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు.



## మల్కాజిగిరిలో కాంగ్రెస్ జండా ఎగరాల్సిందే

అప్పుడే మన ప్రాంతం అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని వెల్లడించారు రేవంత్ రెడ్డి.
లోక్ సభతో పాటు కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ గెలవాలని సూచించారు. హోలీ పండగలోగా అధిష్టానం అభ్యర్థులను ప్రకటిస్తుందని.. కష్టపడిన వారిని ప్రభుత్వంలో భాగస్వాములను చేసే బాధ్యత నాది అని హామీ ఇచ్చారు. బలమైన నాయకత్వం ఉంది.. సమన్వయంతో ముందుకెళ్ళాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏడు అసెంబ్లీ నియోజకవర్గానికి పోటీ చేసిన అభ్యర్థులు ఒక ఐదుగురు సభ్యులతో కమిటీ వేసుకోవాలన్నారు.. మల్కాజిగిరి లో గెలుపు అభ్యర్థిది కాదు.. తనది అని అన్నారు.

## మేం గేట్లు తెరిస్తే.. వరదే

ఇక గృహ నిర్మాణానికిప్రతియేటా 18 వేల నుంచి 20 వేల కోట్లు అంచనా వేశామన్నారు. ఇక ధరణి పోర్టల్ గురించి మాట్లాడుతూ, అది ఆ ప్రభుత్వానికి ధరణి సీక్రెట్ సంస్థ, ఈ వ్యవస్థకు మేం దూరం అన్నారు. ఇక ముఖ్యమంత్రి వెంట ఉంటే రెండో స్థానం ఎలా అంటారు, మేం ఫోన్ ట్యాపింగ్ చెయ్యం.. ఆ అవకాశం మాకు అక్కర్లేదని పొంగులేటి వ్యాఖ్యానించారు.

రాష్ట్రానికి రావాల్సిన నిధులపై కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడేందుకు వెనకాడబోమన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ 10కి పైగా ఎంపీ సీట్లు గెలవబోతున్నామన్నారు పొంగులేటి. కాంగ్రెస్ పార్టీ సెక్యులర్ పార్టీ అని తమకు ఎంఐఎం మద్దతు తెలపుతుందన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో బీఆర్ఎస్ కు ఒకటి రెండు ఎంపీ సీట్లు గెలిస్తే ఎక్కువన్నారు. బీఆర్ఎస్ నేతలపై కక్ష పూరితంగా కేసులు పెడుతున్నామంటున్నారనే దానిపై వివరణ ఇస్తూ,. అవన్ని గత ప్రభుత్వంలో వాళ్లు అధికార దుర్వినియోగంతో చేసిన తప్పులన్నారు.

జలాశయాల్లో నీరు లేకపోవడం, పంటలు ఎండిపోవడం వంటి ఫోటోలు.. వీడియోలు పెట్టి కొన్ని మీడియా సంస్థలు కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు పొంగులేటి. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది డిసెంబర్ లో.. రాబోయే వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని నీటి నిల్వలు ఉంచాల్సిన బాధ్యత గత ప్రభుత్వంపై ఉందని,..కానీ వాళ్లు చేయాల్సిన పనులు చేయకుండా భాధ్యత విస్మరించారని తెలిపారు. కాళేశ్వరం ఫలితం ఎవరికి దక్కిందో అందరికి తెలిసిందేన్నారు.

## ఎన్నికల సిబ్బందికి సీపీ అవగాహన



**హైదరాబాద్, మార్చి21 (అక్షరం న్యూస్):**

: లోక్‌సభ ఎన్నికల సందర్భంగా క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన భద్రత ఏర్పాట్లు, కేసుల నమోదు, సెక్షన్ల అమలు, చట్టపరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి రాచకొండ సీపీ తరుణ్ జోషి అవగాహన కల్పించారు. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు పాటించాల్సిన నియమ నిబంధనలు న్యాయ నిపుణులు రాములు సిబ్బందికి వివరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఎఫ్ఐఆర్ నమోదు, విచారణలో ఎలాంటి అలసత్వం, పక్షపాతం వహించకుండా సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు.
పరిమితికి మించిన అక్రమ నగదును ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ సమక్షంలో సీజ్ చేయాలని సూచించారు. నగదుతో పాటు ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే సామగ్రిని అక్రమంగా తరలిస్తే పట్టుకోవాలని, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ అనుమతి కలిగి ఉన్న ఆయుధాలను స్వాధీనం చేసుకొని ఎన్నికల ప్రక్రియ పూర్తయిన తరువాత తిరిగి అప్పగించాలని సూచించారు. ఈ సమావేశంలో డీసీపీ చంద్రమోహన్, కరుణాకర్, అదనపు డీసీపీలు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రేటర్‌లో సొరంగ మార్గాలు

**డీపీఆర్‌కు ముందుకొచ్చిన 'ఆర్వీ'**

**ఐదు చోట్ల సుమారు 39 కి.మీ. నిర్మాణానికి ఈవోఐ పిలిచిన జీహెచ్ఎంసీ**

**ఆర్వీ కన్సల్టెన్సీ దరఖాస్తును పరిశీలిస్తున్న అధికారులు**



**హైదరాబాద్, మార్చి21 (అక్షరం న్యూస్):**

జీహెచ్ఎంసీ పరిధిలోని ఐదు మార్గాల్లో సొరంగ మార్గాల నిర్మాణాలకు సంబంధించిన ఫీజిబిలిటీ స్టడీ, సమగ్ర ప్రాజెక్టు రూపకల్పన (డిటెల్ట్ ప్రాజెక్టు రిపోర్టు) తయారీకి కేవలం ఒకే ఒక సంస్థ ఆసక్తిని చూపింది. గతంలో కేబీఆర్ పార్కు కింద నుంచి సొరంగ మార్గానికి ఫీజిబిలిటీ స్టడీ, డీపీఆర్ తయారీ పనులు పొందిన ఆర్వీ అసోసియేట్స్, అర్కిటెక్ట్ ఇంజినీర్స్ అసోసియేషన్ ముందుకు రాగా.. తాజా టెండర్‌లో ఆర్వీ మాత్రమే ముందుకు వచ్చింది. కాగా గత నెల ఐదు మార్గాల్లో ఈవోఐ టెండర్ పిలిచిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే వచ్చిన ఆర్వీ దరఖాస్తును అధికారులు పరిశీలిస్తున్నారు. ఐతే ఆర్వీ సంస్థకు డీపీఆర్ తయారీ బాధ్యతలు అప్పగిస్తారా? లేదంటే మరోసారి టెండర్ పిలుస్తారా ? అన్నది వేచి చూడాల్సిందే.

## అడవుల సంరక్షణ అందరి బాధ్యత

### రాష్ట్రంలో అటవీ విస్తీరణం పెంపునకు కృషి: మంత్రి సురేఖ

**హైదరాబాద్, మార్చి21 (అక్షరం న్యూస్):**

అడవులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉన్నదని అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు. ప్రపంచ అటవీ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం కొండా సురేఖ మాట్లాడుతూ 'మానవాళి మనుగడకు, భవిష్యత్ తరాల బాగు కోసం అడువులను సంరక్షించుకోవాలి. ఇది అందరి బాధ్యత.ఈ బాధ్యతను గుర్తుచేయడానికి ప్రతి సంవత్సరం మార్చి 21న ప్రపంచ అటవీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టులు, పట్టణాలు విస్తరించడం వల్ల అటవీ విస్తీరణం రోజురోజుకు తగ్గిపోతున్నది. అటవీ విస్తీరణం పెరుగుదలపై దృష్టిసారిస్తూ ఉన్న అడవులను రక్షించుకుందాం' అని పిలుపునిచ్చారు.



# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు.

### పౌష్టికాహారాన్ని వినియోగించుకోండి

### ఐసిడిఎస్ సూపర్ వైజర్ లావణ్య



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మార్చి 21 :**

అంగన్ వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారాన్ని వినియోగించుకోవాలని ఐసీడీఎస్ సూపర్ వైజర్ లావణ్య సూచించారు. గురువారం మండలంలోని ఫతేషాపూర్ లో జరిగిన పోషణ పక్వాడా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిరుధ్యాన్నాలు, ఆకు కూరగాయాలు, రక్తహీనత తదితర అంశాలపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పించారు. చిరు ధాన్యాల వల్న కలిగే లాభాలు వివరించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మంజుల, విజయలక్ష్మి, మనెమ్మ. ఏఎన్ఎం అన్నపూర్ణ, అయాలు శ్రవంతి, సుగుణ, ఆశ కార్యకర్తలు మమత. భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలకు సివిల్స్‌లో ఉచిత శిక్షణ మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం/ మార్చి.21/ అక్షరం న్యూస్:**

2025లో యూపీఎస్సి నిర్వహించే సివిల్స్ కు సిద్ధమవుతున్న మైనార్టీ అభ్యర్థులకు, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ప్రిలిమ్స్, మెయిన్స్ కు ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ వివరాలను www.tmreistelangana.cgg.gov.in అనే వెబ్సైడ్ నందు ఏప్రిల్ 12లోపు నమోదు చేసుకోవాలన్నారు. అర్హులైన వారికి ఏప్రిల్ 28న ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జిల్లా కేంద్రాల్లో గల మైనారిటీ గురుకుల స్కూల్ లలో స్రీనింగ్ పరీక్ష నిర్వహించబడుతుందని, స్క్రినింగ్ పరీక్షలో మెరిట్ సాధించిన వారికి మాత్రమే ఈ ఉచిత శిక్షణ అందించడం జరుగుతుందని అన్నారు.ఈ యొక్క అవకాశాన్ని మైనారిటీ నిరుద్యోగ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకై 8520860785 అనే నంబర్ కు సంప్రదించాలని తెలిపారు.

## మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్టీయూసీ నాయకులు



**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మార్చి 21 అక్షరం న్యూస్:**

134 సంవత్సరాల సింగరేణి చరిత్రలో మొట్టమొదటిసారిగా రిటైర్డ్ ఏజీఎం శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన బిసి లైజనింగ్ అధికారిని నియమించుకోవడానికి సహకరించిన ఏఐసీసీ కార్యదర్శి, ఐటి పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబును గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేసిన ఐఎన్టీయూసీ సీనియర్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పి ధర్మపురి, ఓసిపి 2 మాజీ పిట్ సెక్రటరీ ఉయ్యాల కుమారస్వామి...

## రైతు సదస్సు ను జయప్రదం చేయాలని తెలంగాణ రైతాంగ సమితి పిలుపు.

**గద్వాల్ జిల్లా/అయిజ మండలం/మార్చి21/అక్షరం న్యూస్:-**


మండల పరిధిలోఈ నెల 23న భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా రైతుల సమస్యలను పరిష్కరించే దిశగా హైదరాబద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ రైతాంగ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ శాంతినగర్ నందు గురువారం పిలుపునిచ్చారు.

ప్రధాన డిమాండ్లు:- సాదా కాగితాల ద్వారా కొన్న 15, లక్షల రైతుల భూములకి వెంటనే పట్టాలివ్వాలి.యంఎస్ స్వామి నాథన్ సిపారసులు అమలు చేసి డబ్ల్యూటీవో, నుండి బయటికి రావాలి. రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి. వక్తలు:-ప్రొఫెసర్ జి హరగోపాల్,అల్తాఫ్, జానయ్య, జర్నలిస్ట్ పాశం యాదగిరి, ఆర్ఎస్వి. కన్నెగంటి రవి హాజరవుతున్నారు. శాంతినగర్ నందు గురువారం ఈ కరపత్రం విడుదల లో పిఏ పాల్గొన్నవారు:-రైతు సంఘము నాయకులు తుమ్మలపల్లి గోపాల్ రెడ్డి,మహిళా సంఘము నాయకురాలు నాగమణి,శాంతినగర్ దేవేంద్ర, రామాపురం రాముడు, రాజోలి వీరన్న, కలుకుంట్ల మల్లన్న,అంబేద్కర్ సంఘము నాయకులు శాంతినగర్ లాజర్,జులేకల్ బిచ్చన్న, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్ డి. హనుమంతు రైతులందరు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.



### చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాము

### వి.జగదీశ్వర్ గౌడ్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్





**శేరిలింగంపల్లి మార్చి 21 అక్షరం ప్రతినిధి**

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లో చేరిన మాజీ ఎస్.సి సెల్ అధ్యక్షులు, తెలంగాణ మాదిగ దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు జంగయ్య, డివిజన్ ఎస్.సి సెల్ అధ్యక్షులు కొత్తదొడ్డి జాన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గుండ్ల శ్రీనివాస్, శోభ, సరస్వతీ పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషకరమని వి. జగదీశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ నేపథ్యంలో జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురిస్తామని, ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ...మీతో నడుస్తాం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజల ఆశీర్వాదం బలంగా ఉందని, శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. ఎంపీ అభ్యర్థి గెలుస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని అన్నారు.

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో హైటెక్ సిటీ సైతం శేరిలింగంపల్లి నియోజకవర్గ అంతర్భాగమే అయినా అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అందుకు కార్యకర్తలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి, బలింగ్ యాదగిరి గౌడ్, నాయకులు పట్వారీ శశిధర్, సంగమేష్, రవి, వెంకట్ కృష్ణ, వల్లి రమణ, లోకేష్, మాజర్, పాండు, శ్రీను, సాయి, శివ, మహిళలు సునీత, పద్మ, ఆశ, అనూష, లావణ్య, లలిత, చంద్రకుమారి, రేణుక, అఖిల, విజయ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్‌గా జనక్ ప్రసాద్ నియామకం

### సంఘటిత, అసంఘటిత కార్మిక లోకానికి మేలు జరిగేలా జనక్ ప్రసాద్ కృషి చేస్తారు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.21/ అక్షరం న్యూస్**

తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్ కలిసి శుభాకాంక్షలు తెలిపి సన్మానించిన కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం. డి.రజాక్ , మణుగూరు వైస్ ప్రెసిడెంట్ కృష్ణం రాజు , ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక లోకానికి ఎనలేని సేవ చేసిందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను గుర్తించి వారికి ఈ పదవి ఇచ్చిందని , రాష్ట్రంలో ఉన్న అన్ని పరిశ్రమలలో పనిచేస్తున్న సంఘటిత ,అసంఘటిత కార్మిక లోకానికి మేలు జరిగేలా జనక్ ప్రసాద్ కృషి చేస్తారని, ఈ నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధన్యవాదాలు తెలిపారు .

ఈ కార్యక్రమంలో వారితో పాటు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి , సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి , సెంట్రల్ జనరల్ సెక్రెటరీ వంగ లక్ష్మీపతి గౌడ్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంఛార్జి వికాస్ కుమార్ యాదవ్ , ఆర్జి-3 నాయకులు ఉయ్యాల కుమార స్వామి , సురేష్ , రామారావు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు .

## ఎన్టిపిసి మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే



**జ్యోతి నగర్ మార్చ్ 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ఎన్టిపిసి మజీద్ హల్ఫియా లో గురువారం సాయంత్రం జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంల మజీద్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి అసీఫ్ పాషా కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## టిఆర్.వీకే.ఎస్ నాయకులు శేషం రాజు మృతి తీరని లోటు

### శేషం రాజు కుటుంభ సభ్యులను ఓదార్చిన టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర నాయకులు : చారుగుండ్ల రమేష

**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మార్చి.21 /అక్షరం న్యూస్**

టిఆర్.వీకే.ఎస్ నాయకులు శేషం రాజు మృతి తీరని లోటని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర నాయకులు చారుగుండ్ల రమేష్ అన్నారు. శేషం రాజు మృతదేహానికి పూల మాలలు వేసి ,కుటుంభ సభ్యులను ఓదార్చి చారుగుండ్ల రమేష తన ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయనతో పాటు నాయకులు కె. రవి కుమార్ ,తోట కోటేశ్వర్ రావు ,ఆర్.శ్రీనివాస్ ,ముత్యాల రాంబాబు, సల్లం పరమేష్ , కాలువ రవికుమార్ యాదవ్ , సుభాని , దంచనాల రాంబాబు , మేదర రమేష్ ,ఎండి.అమీన్, ఎస్. పద్మాకర్ రాజు, తదితరులు పాల్గొన్నారు .



## గడప గడపకు గ్యారెంటీ

**ఏ కష్టమొచ్చినా ఆదుకుంటాం.**

**ఆపదలో అండగా ఉంటాం.**

**ఖమ్మం రూరల్ మండల పర్యటనలో మంత్రి పొంగులేటి సతీమణి మాధురి**





**ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / మార్చి 21/ అక్షరం న్యూస్ :/**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీ పథకాలు గడప గడపకూ అందుతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి పేర్కొన్నారు. ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆదుకుంటామని ఆపదలోనూ తామంతా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు తెల్దారుపల్లి మద్దులపల్లి పొన్నేకల్ తల్లంపాడు కొండాపురం చింతపల్లి ఆరెకోడు తండా ఆరెకొడు ఆరెంపుల బారుగుడెం గొల్లగూడెం తదితర గ్రామాలను గురువారం ఆమె సందర్శించారు. పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. చనిపోయిన బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ పక్షాన న్యాయం చేకూర్చే బాధ్యత మంత్రి పొంగులేటి తీసుకుంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మద్ది మల్లా రెడ్డి నాగండ్ల శ్రీనివాసరావు మద్ది కిషోర్ రెడ్డి అజ్మీరా అశోక్ బండి జగదీష్ తమ్మినేని నవీన్ ఏనుగు వెంకట్ రెడ్డి తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మద్ది వీరారెడ్డి కర్లపూడి భద్రకాళి ఏటుకూరి సుధాకర్ మెండె వెంకటేష్ యాదవ్ కృష్ణ రావు నల్లపునేని కౌశిక్ అంజయ్య గురు నారాయణ తదితరులు ఉన్నారు.

## నేడు ఎన్టీపీసీలో ప్రపంచ నీటి దినోత్సవం అవగాహన ర్యాలీ

**జ్యోతి నగర్ మార్చ్ 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**

ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని నీటి ప్రాముఖ్యతను వివరిస్తూ ఈనెల 22న ఉదయం అవగాహన ర్యాలీ లో ఎన్ టి పి సి ఉద్యోగులు కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొనాలని యాజమాన్యం కోరింది, ఈ సందర్భంగా ఎన్టీపీసీ టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ నుంచి ఉదయం 6 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.కాలనీవాసులు విద్యార్థుల తో పాటు వివిధ అసోసియేషన్ల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని, నీటి ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతిజ్ఞ చేస్తామని పేర్కొన్నారు.

## బ్రహ్మోత్సవాల్లో వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం.

**కరీంనగర్/సైదాపూర్,మార్చి21(అక్షరం న్యూస్):**

మండలంలోని ఎక్లాస్పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం వెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.పద్మావతి దేవి,వెంకటేశ్వర స్వామికి పద్మశాలి కులస్థులు పట్టువస్త్రాలు,తలంబ్రాలు సమర్పించి ఊరేగింపు చేశారు.ఇక్కడ ఆలయ పూజారులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# కేజ్రీ అరెస్టుపై భగ్గుమన్న 'ఇండియా' కూటమి

**కేజ్రీ అరెస్టుపై భగ్గుమన్న 'ఇండియా' కూటమి**
**ఇది నియంతృత్వ చర్య: రాహుల్**
**బీజేపీ దిగజారుడుతనం: పవార్**
**ఓటమి భయంతోనే..: ఎంకే స్టాలిన్**
**ది నియంతృత్వ చర్య**



మీడియా సంస్థలను స్వాధీనం చేసుకుని, ప్రతిపక్షాలను చీల్చడం, కంపెనీల నుంచి డబ్బును దోచడం, విపక్షాల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం వంటి చర్యలతో.. దుష్టశక్తి(మోదీని ఉద్దేశించి)కి సంతృప్తి లేదు. ఇప్పుడు ఎన్నికైన సీఎంలను కూడా అరెస్టు చేయడం సాధారణంగా మారింది. భయకంపితుడైన ఓ నియంత ప్రజాస్వామ్యాన్ని వధించాలనుకుంటున్నారు. ఇండియా కూటమి దీనికి దీటుగా సమాధానమిస్తుంది.

– రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అగ్రనేత

విపక్ష నేతలను భయపెడుతున్నారు

కేజ్రీవాల్ అరెస్టు రాజ్యాంగ వ్యతిరేకం. రాజకీయాలను ఇంతగా దిగజార్చడం మోదీ సర్కారుకు తగదు. విపక్ష నేతలంతా ఏ రాత్రికి ఈడీ, సీబీఐ, ఐటీ దాడులు జరుగుతాయో తెలియక భయపడుతున్నారు. ఒక సీఎం(హేమంత్ సోరెన్)ను జైలుపాలు చేశారు. ఇప్పుడు మరో ముఖ్యమంత్రి(కేజ్రీవాల్)ని అరెస్టు చేశారు. భారత చరిత్రలోనే ఇలాంటి సిగ్గుమాలిన చర్యలను ఏనాడూ చూడలేదన్నారు.
– ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

ఎన్నికల్లో బీజేపీని ఓడించాలి
ఇండియా కూటమికి చెందిన రెండో సీఎంను అరెస్టు చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలంటే ఎన్నికల్లో బీజేపీని ఓడించాల్సిందే.
– సీతారాం ఏచూరి, సీపీఎం నేత

బీజేపీది దిగజారుడుతనం
అధికారం కోసం బీజేపీ ఎంతకైనా దిగజారుతుందనడానికి ఈ అరెస్టు నిదర్శనం. ఈ రాజ్యాంగ వ్యతిరేక చర్యపై ఇండియా కూటమి ముక్తకంఠంతో నిరసిస్తుంది.
– శరద్‌పవార్, ఎన్సీపీ నేత

ఓటమి భయంతోనే కేజ్రీవాల్ అరెస్టు
పదేళ్ల పాలనలో వైఫల్యాలను ఎదుర్కొన్న ఫాసిస్టు బీజేపీ ఓటమి భయంతోనే కేజ్రీవాల్‌ను అరెస్టు చేసింది. ఈ చర్యతో బీజేపీ ప్రతిష్ఠ పాతాళానికి దిగజారిపోయింది. ప్రతిపక్ష నేతలను వేటాడడం బీజేపీ నిరాశానిస్పృహలకు సంకేతం. కేజ్రీవాల్ అరెస్టుతో ప్రజల ఆగ్రహం మరింత పెరుగుతుంది. ఆ ఆగ్రహ జ్వాలలు ఇండియా కూటమిని విజయం దిశగా తీసుకెళ్తాయి.
– ఎంకే స్టాలిన్, తమిళనాడు సీఎం

కోడ్ అమల్లో ఉండగా అరెస్టా?
ఎన్నికలకు కొద్ది రోజుల ముందు.. ఈసీ కోడ్ అమలులో ఉన్న సమయంలో సీఎంను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ముఖ్యమంత్రులు, విపక్ష నేతలు అరెస్టయితే.. దేశంలో స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు ఎలా జరుగుతాయి? సుప్రీంకోర్టు, ఈసీ కూడా రక్షణ కల్పించకుంటే.. బీజేపీ నియంతృత్వం నుంచి ప్రజలకు రక్షణ ఎలా?
– ఓబ్రెయిన్, టీఎంసీ ఎంపీ

ఇది రాజకీయ ప్రతీకారమే
విపక్షాలను అణచివేయడానికి ఈడీ, సీబీఐలను బీజేపీ ఆయుధాలుగా వాడుకుంటోంది. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ.. విపక్ష నేతలను టార్గెట్‌గా చేసుకుంటున్నారు. ఇది బీజేపీ రాజకీయ ప్రతీకార చర్యకు నిదర్శనం. ఈ అరెస్టు చట్ట వ్యతిరేకం.
– కేటీఆర్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్

కిడ్నాప్ డ్రామా ఆడిన యువతి.. బంధించిన ఫొటోలు పంపి తండ్రి నుంచి రూ.30 లక్షలు డిమాండ్ %ఔశీమ్రఅ ఋుఎవం ఎఱఅఎఋుజూజూఅఅస్ర% ఎ ఒక యువతి కిడ్నాప్ డ్రామా ఆడింది. కొందరు వ్యక్తులు తనను కిడ్నాప్ చేసి బంధించారని ఆరోపించింది. చేతులు, కాళ్లు తాడుతో కట్టేసి ఉన్న ఫొటోలు తండ్రి మొబైల్‌కు పంపింది. విడిపించేందుకు రూ.30 లక్షలు డిమాండ్ చేసింది.

# హైదరాబాద్‌లో తగ్గిన వాయు కాలుష్యం

**కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అయ్యే హైదరాబాద్ వాసులకు కాస్త ఊరట. నగరంలో వాయు కాలుష్యం తగ్గుముఖం పట్టిందని ఓ అంతర్జాతీయ సంస్థ అధ్యయనంలో వెల్లడైంది.**
**హైదరాబాద్‌లో తగ్గిన వాయు కాలుష్యం**
**సంగారెడ్డి, పటాన్‌చెరులో కూడా..**

## ఐక్యూ ఎయిర్ అధ్యయనంలో వెల్లడి

హైదరాబాద్, మార్చి :

కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అయ్యే హైదరాబాద్ వాసులకు కాస్త ఊరట. నగరంలో వాయు కాలుష్యం తగ్గుముఖం పట్టిందని ఓ అంతర్జాతీయ సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం వివిధ నగరాల్లో వాయు కాలుష్యంపై స్విట్జర్లాండ్ కేంద్రంగా ఉన్న ఐక్యూ ఎయిర్ సంస్థ ఇటీవలే అధ్యయనం నిర్వహించింది. ఇందులో హైదరాబాద్‌తోపాటు సంగారెడ్డి, పారిశ్రామిక సంస్థలున్న పటాన్‌చెరులోనూ వాయు కాలుష్యం గతంతో పోలిస్తే తగ్గినట్టు నివేదికలో పేర్కొన్నారు. హైదరాబాద్‌లో వాయు కాలుష్యం 2019-20లో పీఎం-10 101ఉండగా, 2022-23లో 87గా ఉంది. 2023-24 సంవత్సరంలో ప్రస్తుతం ఇది 83గా నమోదైందని సంస్థ వెల్లడించింది. అలాగే సంగారెడ్డి, పటాన్‌చెరులోనూ గతేడాదితో పోలిస్తే ప్రస్తుతం వాయు కాలుష్యం తగ్గిందని తెలిపింది. గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) పరిధిలో వాయు కాలుష్యంలో రహదారి దుమ్ము 32శాతం, వాహనాల కాలుష్యం 18శాతం ఉందని నివేదిక పేర్కొంది. జీహెచ్ఎంసీ పరిధిలో టీఎస్ఆర్టీసీ డీజిల్ బస్సుల స్థానంలో విద్యుత్తు వాహనాలు ఉపయోగించడం, ప్రధాన రహదారులు దాటేందుకు పాదచారులు ఉపయోగించేందుకు ట్రాఫిక్ పెలికాన్ సిగ్నల్స్ ఏర్పాటుచేయడం, ట్రాఫిక్ రద్దీని బట్టి ఆటోమెటిక్‌గా మారే అడాప్టివ్ ట్రాఫిక్ కంట్రోల్ సిస్టం (ఏటీసీఎస్) ఏర్పాటుతో కాలుష్యం తగ్గుతోందని తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది.



# కిడ్నాప్ డ్రామా ఆడిన యువతి..

## బంధించిన ఫొటోలు పంపి తండ్రి నుంచి రూ.30 లక్షలు డిమాండ్



భోపాల్: ఒక యువతి కిడ్నాప్ డ్రామా ఆడింది. కొందరు వ్యక్తులు తనను కిడ్నాప్ చేసి బంధించారని ఆరోపించింది. చేతులు, కాళ్లు తాడుతో కట్టేసి ఉన్న ఫొటోలు తండ్రి మొబైల్‌కు పంపింది. విడిపించేందుకు రూ.30 లక్షలు డిమాండ్ చేసింది. తండ్రి ఫిర్యాదుతో దర్యాప్తు చేసిన పోలీసులు నకిలీ కిడ్నాప్ వ్యవహారాన్ని బయటపెట్టారు. మధ్యప్రదేశ్‌లోని శివపురికి చెందిన 21 ఏళ్ల కావ్యకు పోటీ పరీక్షల్లో శిక్షణ ఇచ్చేందుకు రాజస్థాన్ కోటాలోని కోచింగ్ సెంటర్‌లో తల్లిదండ్రులు చేర్పించారు. కుమార్తెతో పాటు మూడు రోజులు హాస్టల్‌లో ఉన్న ఆమె తల్లి తిరిగి మధ్యప్రదేశ్‌లోని సొంత ఊరికి వెళ్లిపోయింది.

కాగా, కావ్య తన స్నేహితులతో కలిసి విదేశాలకు వెళ్లి అక్కడ చదువుకోవాలని భావించింది. తల్లి వెళ్లిన తర్వాత మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌కు చేరుకుంది. ఇద్దరు మగ స్నేహితులతో కలిసి ఒక రూమ్‌లో ఉంటున్నది. అయితే కోటాలో ఉండి అక్కడ చదువుకుంటున్నట్లుగా తల్లిదండ్రులను నమ్మించింది. పరీక్షలకు సంబంధించిన మార్కుల వివరాలు కూడా పేరెంట్స్ మొబైల్‌కు పంపింది.

మరోవైపు మార్చి 18న కావ్య తండ్రి మొబైల్ ఫోన్‌కు కొన్ని ఫొటోలు వచ్చాయి. అతడి కుమార్తెను తాళ్లతో బంధించి కిడ్నీప్ చేసినట్లు మెసేజ్‌లో ఉంది. ఆమెను విడిపించేందుకు రూ.30 లక్షలు డిమాండ్ చేశారు. దీంతో ఆందోళన చెందిన కావ్య తండ్రి హుటాహుటిన కోటా వెళ్లాడు. కుమార్తె కిడ్నాప్ గురించి అక్కడి పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

కాగా, దర్యాప్తు చేసిన కోటా పోలీసులు కావ్య మూడు రోజుల్లోనే అక్కడి నుంచి ఇండోర్‌కు వెళ్లినట్లు గుర్తించారు. ఇద్దరు మగ స్నేహితులతో కలిసి ఉన్నట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్నారు. ఆమె స్నేహితురాలిని ప్రశ్నించిన తర్వాత కావ్య కిడ్నాప్ నకిలీ అని నిర్ధారించారు. స్నేహితులతో కలిసి విదేశాల్లో చదువుకునేందుకు కిడ్నాప్ డ్రామా ఆడినట్లు తెలుసుకున్నారు. స్నేహితుల ఇంట్లో ఫొటోలు తీయించుకుని తండ్రికి పంపి రూ.30 లక్షలు డిమాండ్ చేసిందని కోటా పోలీసులు గుర్తించారు.
మరోవైపు కావ్య, ఇద్దరి మగ స్నేహితుల మొబైల్ ఫోన్లు స్విచ్ఛాఫ్‌లో ఉన్నాయని కోటా పోలీసులు తెలిపారు. ఈ నేపథ్యంలో ఆమె ఎక్కడ ఉన్నా సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలని సూచించారు. శివపురి పోలీసులు కూడా ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. కావ్య ఆచూకీని గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

# రుణాల పేరిట రూ.2.37కోట్లు స్వాహా

## ఖాతాల నుంచి కాజేసిన బ్యాంక్ మేనేజర్




నూతన్‌కల్: ఖాతాదారుల పేరుతో బ్యాంకు మేనేజర్ రుణాలు తీసుకున్న ఘటన సూర్యాపేట జిల్లా నూతన్‌కల్ మండలం తాళ్లసింగారంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తాళ్లసింగారం బ్రాంచ్ ఎస్‌బీఐ మేనేజర్‌గా పనిచేసిన హరిప్రసాద్ గతంలో సమభావన సంఘాలు, రైతుల పేరుతో రూ.2.37 కోట్లను జారీ చేసి, ఆ వెంటనే స్వాహా చేశారు. మూణ్నెల్ల క్రితం బ్యాంకు ఆడిట్‌లో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. టీక్యాతండా గ్రామంలో ఉన్న మల్సూర్ స్వామి సమభావన సంఘం, దండుమైసమ్మ సమభావన సంఘం, శ్రీవేంకటేశ్వర సమభావన సంఘాలకు తలా రూ.15 లక్షల చొప్పున, తాళ్లసింగారం గ్రామంలో రైతులకు రూ. లక్షలు అప్పు ఇచ్చినట్లుగా రికార్డులు చెబుతున్నాయి. అయితే.. అన్ని ఖాతాల్లోనూ రుణం డబ్బు జమవ్వగానే.. ఇతరుల ఖాతాల్లోకి బదిలీ అయినట్లు ఆడిట్ అధికారులు గుర్తించారు. ఇలా రూ.2.37 కోట్ల మేర రుణాల మంజూరు.. ఆ వెంటనే ఇతర ఖాతాల్లోకి బదిలీ జరిగినట్లు నిర్ధారించారు. ఇలా నగదు బదిలీ చేయడంలో హరిప్రసాద్‌కు బ్యాంకులోని ఆధార్ కేంద్రం నిర్వాహకుడు, ఇతర సిబ్బంది సహకరించినట్లు సమాచారం. ఆడిట్ తర్వాత ఉన్నతాధికారులు హరిప్రసాద్‌ను సస్పెండ్ చేశారు. నెల క్రితం బ్యాంకు మేనేజర్‌గా బాధ్యతలను స్వీకరించిన రవీందర్.. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన తుంగతుర్తి సీఐ శ్రీనివాస్, ఎస్సై సైదులు గురువారం దర్యాప్తు ప్రారంభించారు. ఈ క్రమంలో పలువురు బాధితుల స్టేట్‌మెంట్లను రికార్డ్ చేశారు.

# బరాజ్‌ల డిజైన్లు ఇవ్వండి

## మార్గదర్శకాలను పాటించారా?
## సీడీవోకు ఎన్‌డీఎస్‌ఏ ప్రశ్నలు
## రెండో రోజూ విచారణ.. వివిధ విభాగాలతో భేటీ

హైదరాబాద్, మార్చి 21 (అక్షరం న్యూస్): మేడిగడ్డతోపాటు, అన్నారం, సుందిళ్ల బరాజ్‌లకు సంబంధించిన డిజైన్లను సీడీవోనే రూపొందించారా? ఎవరి ప్రమేయమైనా ఉందా? సీడబ్ల్యూసీ మార్గదర్శకాలను పాటించారా? షీట్ ఫైల్స్, సీకెంట్ ఫైల్స్‌ను వాడాలని ఎవరు నిర్ధారించారు? ఎలాంటి లోపాలను గుర్తించారు? అంటూ సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ అధికారుల(సీడీవో)ను నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్‌ఏ) నిపుణులు ప్రశ్నించారు.

మేడిగడ్డ బరాజ్ కుంగుబాటుతోపాటు, మిగిలిన రెండు బరాజ్‌లలో సాంకేతిక సమస్యలను పరిశీలించి, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన పునరుద్ధరణ చర్యలపై సిఫారసు చేసేందుకు నియమించిన చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలోని ఎన్‌డీఎస్‌ఏ నిపుణుల కమిటీ చేపట్టిన విచారణ గురువారం సైతం కొనసాగింది. ఎన్‌డీఎస్‌ఏ బృందం జలసౌధలో తొలుత సీడీవో అధికారులతో భేటీ అయింది. బరాజ్‌ల నిర్మాణ సమయంలో సీడీవోలో పనిచేసిన ఎస్ఈలు, డీఈఈలపై ప్రశ్నల వర్షం కురిపించింది.
ప్రతి బరాజ్ డిశ్చార్జి కెపాసిటీ, ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో పరిమాణం, మేడిగడ్డకు సంబంధించి షీట్ ఫైల్స్‌ను ఎందుకు వాడలేదు? అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లలో తేడాలు ఎందుకున్నాయి? తదితర అంశాలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల డిజైన్లను తామే రూపొందించామని, మేడిగడ్డ బరాజ్ డిజైన్‌ను మాత్రం నిర్మాణ ఏజెన్సీనే రూపొందించిందని సీడీవో అధికారులు వెల్లడించినట్టు తెలిసింది.

బరాజ్‌లకు సంబంధించిన ఒరిజనల్ డిజైన్లను అందజేయాలని ఎన్‌డీఎస్‌ఏ కోరగా, వాటిని విజిలెన్స్ అధికారులు తీసుకెళ్లారని బదులిచ్చినట్టు తెలిసింది. విచారణ అనంతరం డిజైన్లకు సంబంధించి



సీడబ్ల్యూసీ మార్గదర్శకాలను పాటించారా? నిర్వహించిన పరీక్షలు? డిజైన్ల రూపకల్పనలో పరిగణనలోకి తీసుకున్న అంశాలు, టెక్నో ఎకనామిక్ రేషియో తదితరమైన 9 సాంకేతిక అంశాలకు సంబంధించిన ఒక ప్రశ్నావళిని సీడీవో అధికారులకు అందజేశారు. ఆయా అంశాలకు సంబంధించిన సమగ్ర వివరాలను, డిజైన్లను అదే నిర్దేశిత ఫార్మాట్‌లో అందజేయాలని ఆదేశించారు.

ఓఅండ్ఎం నివేదికలివ్వండి..?
ఎన్‌డీఎస్‌ఏ బృందం ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్ అధికారులతో ప్రత్యేకంగా భేటీ అయ్యింది. మూడు బరాజ్‌లకు సంబంధించి అనేక అంశాలను అడిగి తెలుసుకున్నది. ఓఅండ్ఎంకు సంబంధించిన రికార్డులను అందజేయాలని అధికారులను ఆదేశించింది. ముఖ్యంగా 2019లో మేడిగడ్డ బరాజ్ వద్ద గుర్తించిన సమస్యలపై ఎక్కువగా వివరాలను సేకరించినట్టు సమాచారం.

# టిఫిన్ సెంటర్‌లో పేలిన సిలిండర్..

## ఒక్కసారిగా చెలరేగిన మంటలు



ఎల్బీనగర్ : వనస్థలిపురం రైతుబజార్ సమీపం లోని టిఫిన్ సెంటర్ డబ్బలో బుధవారం సాయంత్రం సిలిండర్ పేలింది. దీంతో ఒక్కసారిగా మంటలు అంటుకోడం తో చుట్టుపక్కల వ్యాపారస్తులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు మంటలను అర్పే ప్రయత్నం చేశారు. మంటలు ఎక్కువ అవ్వడంతో పక్కన ఉన్న ఓం సాయి బ్యాగులషాప్ కి వ్యాపించాయి.. సమీపంలో పెట్రోల్ బంక్ ఉండడంతో స్థానికులు ఏమవుతుందో ఆని పరుగులు తీశారు.

పోలీసులు, ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని చాకచక్యంగా మంటలను తొందరలోనే అడుపులోకి తెచ్చారు. టిఫిన్ సెంటర్ ను ఈ రోజే మొదలుపెట్టినట్లు నిర్వాహకులు సుబ్బారావు తెలిపారు. బ్యాగుల షాప్ నిర్వాహకులు రాజకుమార్ సుమారు లక్ష 50వేల వరకు నష్టం జరిగిందని ఆవేదన వెల్లబుచ్చారు. కేసు నమోదు చేసుకున్న వనస్థలిపురం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చెన్నై సౌత్ బరిలో తమిళిసై

## 9 మందితో బీజేపీ మూడో జాబితా

న్యూఢిల్లీ, మార్చి 21: లోక్‌సభ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికలో మిగిలిన పార్టీలతో పోలిస్తే బీజేపీ ఒకడుగు ముందే ఉంటోంది. కాంగ్రెస్ కంటే ముందే రెండు జాబితాలను ప్రకటించిన బీజేపీ, గురువారం 9 మంది అభ్యర్థులతో మూడో జాబితాను విడుదల చేసింది. ఈ తొమ్మిది స్థానాలూ తమిళనాడులోనివే. ఈనెల 19న తెలంగాణ గవర్నర్ పదవితోపాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తమిళిసై సౌందర రాజన్‌కు చెన్నై సౌత్ లోక్‌సభ సీటును కేటాయించారు. గవర్నర్ పదవికి రాజీనామా చేసిన రెండు రోజులకే ఆమెకు లోక్‌సభ సీటును కేటాయించడం గమనార్హం. ఇక తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలైకు కోయంబత్తూర్, కేంద్ర మంత్రి ఎల్.మురుగన్‌కు నీలగిరి(ఎస్సీ), కేంద్ర మాజీ మంత్రి పోన్ రాధాకృష్ణన్‌కు కన్యాకుమారి స్థానాలు కేటాయించారు. అదేవిధంగా.. చెన్నై సెంట్రల్ నుంచి వినోజ్ పీ సెల్వమ్, వెల్లూర్ నుంచి ఏసీ షణ్ముగం, కృష్ణగిరి నుంచి సి. నరసింహన్, పెరంబలూర్ నుంచి టీఆర్ పారివేందర్, తూత్తుకుడి నుంచి నైనార్ నాగేంద్రన్ లోక్‌సభకు పోటీ చేయనున్నారు. కాగా, బీజేపీ తొలి జాబితాలో 194 మంది, రెండో జాబితాలో 72 మంది పేర్లను ప్రకటించింది. మూడు జాబితాల్లో కలిపి ఇప్పటి వరకు 275 లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ఆ పార్టీ ప్రకటించింది. మరో 268 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. కాగా, కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు రెండు జాబితాల్లో కలిపి 82 స్థానాలకు మాత్రమే అభ్యర్థులను ప్రకటించింది.



# వెలమ కమిషన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



పెద్దపల్లి టౌన్ మార్చి 21 అక్షరం న్యూస్

ఏఐవిఏ సూచన మేరకు గురువారం రోజున పెద్దపల్లి జిల్లా వెలమ సంక్షేమ సంఘము అధ్యక్షులు డాక్టర్ టి.వెంకటేశ్వర్ రావు ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని సామాజిక వర్గాలకు కమిషన్స్ ఏర్పాటు చేసిన విదంగా వెలమ సామాజిక వర్గానికి కూడా పద్మనాయక వేలమ కమిషన్ ఏర్పాటు చేయాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావుకి వెలమ సంఘం నాయకులు వినతి పత్రం అందచేస్తూ మరియు వారి ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం సమర్పించాలని ఎమ్మెల్యేకు అందజేయడం జరిగింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో గుజ్జ బుచ్చా రావు డి నర్సింగ రావు బి.బాబురావు ఎస్ కాంతా రావు ఈ లక్ష్మణ రావు పి మాధవరావు కే సంపత్ రావు పి సంపత్ రావు జె ప్రభాకర్ రావు ఏ సంపత్ రావు యం ప్రకాష్ రావు పి ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు

## న్యాయశాఖ కార్యదర్శి కి సన్మానం




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 21 అక్షరం న్యూస్:

మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రేండ్ల తిరుపతి ఇటీవల న్యాయశాఖ కార్యదర్శి గా బాధ్యతలు చేపట్టగా గురువారం కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామానికి చెందిన తిరుపతి ఉన్నత పదవులలో ఉండటం చాలా సంతోషకరమని, గ్రామానికి ఎంతో గర్వకారణమన్నారు . గ్రామ యువత ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

# ప్రతి గ్రామపంచాయతీలో 150 మందికి 'ఉపాధి' ప్రణాళికలు

- 20వేల మంది కూలీలు పనిచేస్తున్నారు
- వేసవిలో పూర్తి సౌకర్యాలు కల్పించాలి
- డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్



రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 21 అక్షరం న్యూస్::

పెద్దపల్లి జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీలో 150 మంది కూలీలకు ఉపాధి కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని డీఆర్డీఏ పీడీ రవీందర్ రాథోడ్ అన్నారు. గురువారం రత్నాపూర్ పరిధిలోని రామగిరి ఖిల్లాలో నడుస్తున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. 266 గ్రామపంచాయతీలో ఉండగా, అన్ని గ్రామాలలో ఉపాధి పనులు నడుస్తున్నాయన్నారు. ప్రస్తుతం 20 వేల మంది ఉపాధి కూలీలు పని చేస్తున్నారని ఆయన తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఉపాధి వేతనం తక్కువగా వస్తుందని, ఇక్కడ పనితీరు మెరుగుపరచాలని, వేతనాలు పెరిగేలా కృషి చేయాలని సిబ్బందికి సూచించారు. ఉపాధి పని జరిగే ప్రదేశాలలో త్రాగునీరు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నారని , ఎండ తీవ్రత తగలకుండా చిన్న డేరాలు ఏర్పాటు చేయాలనీ, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లో ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. పీడీ వెంట ఏపీడీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్లు మల్కా అఖిలా, లింగాల సుప్రియ, ఫీల్డ్ అసిస్టెంట్ సందేవేన జ్యోతి పాల్గొన్నారు.

## పట్టణ ప్రజలకు వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా ముందు జాగ్రత్తలు



వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/మార్చి 21 అక్షరం న్యూస్/ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ ప్రజలకు తాగునీటిని అందించే విధంగా చర్యలు చేపట్టిన మున్సిపల్ అధికారులురానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని నర్సంపేట పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గత ఆదివారం నాడు నర్సంపేట పట్టణంలోని నల్లాల బావిని, ఫిల్టర్ బెడ్, వరమ్మతోట బావిని, స్వయంగా పరిశీలించి, స్థానిక కమిషనర్, మున్సిపల్ అధికారులతో మాట్లాడి పట్టణ ప్రజలు సాగునీటి సమస్య ఎదుర్కొనే ప్రమాదం ఉందని తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించగా స్పందించిని స్థానిక కమిషనర్,మున్సిపల్ అధికారులు, నల్లాల బావి దగ్గర పట్టణ ప్రజలకు తాగు నీటిని అందించే చర్యలను చేపడుతున్న మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది.

# విటిసి, ఐఎంఇ, పీఎంఈ ఆన్లైన్ ద్వారా చేయుటకు అవగాహన




రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చి 21 అక్షరం న్యూస్:

సింగరేణి హెచ్ ఆర్. డి విభాగం వారి ఆధ్వర్యం లో రామగుండం -3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని గనులలో, విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న సింగరేణి ఉద్యోగులు, కాంట్రాక్టు ఉద్యోగులకు ఎం.వి.టి.సి ట్రైనింగ్, మెడికల్ లో ఐ.ఎం.ఇ, పి.ఎం.ఇ కొరకు వెళ్లేటప్పుడు ఇచ్చే రిక్విజేషన్ ( అభ్యర్థన) రాతపూర్వకంగా కాకుండా ఆన్లైన్ ద్వారా ఇవ్వడానికి అవగాహన, ట్రైనింగ్ కార్యక్రమాన్ని గురువారం జిఎం కార్యాలయం నందు కార్పొరేట్ ఐ.టీ విభాగం డి.జీ.ఎం శ్రీ హరి శంకర్ నిర్వహించారు.ఇందులో రామగుండం -3 అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని వివిధ గనుల, విభాగాల సంబంధిత అధికారులు , ఉద్యోగులకు పి.పి.టి ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎం.వి.టి.సి లో ట్రైనింగ్, మెడికల్ ఐ.ఎం.ఇ, పి.ఎం.ఇ ల కోసం పంపించే ఉద్యోగులకు ప్రస్తుతం రిక్విజేషన్ ద్వారా పంపించడం జరుగుతుందని, దానిని ఇకముందు ఆన్లైన్ ద్వారా పంపించే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగినదని, దానికోసం ఈ అవగాహన సదస్సు మరియు ట్రైనింగ్ ను నిర్వహించడం జరుగుతుందని, ఇకముందు అందరు కూడా ఆన్లైన్ ద్వారానే పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ అధికారి సిహెచ్. వెంకటరమణ, పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి, డాక్టర్ వి.కళ్యాణ్ చక్రవర్తి, ఎం వి టి సి మేనేజర్ మల్లన్న, సేఫ్టీ అధికారులు ఆసిఫ్ యాసిన్, రవీందర్, ఐ. టి అధికారులు ఆర్. రాజేశ్వరి, నాగ దీప, రిష్మ, డివైపిఎం లు వి. సునీల్ ప్రసాద్, హరీష్, సీనియర్ పి. ఓ. లు పి. రాజేశం, బి. మురళి, ఎల్. రవిచంద్ర, సంక్షేమ అధికారి సాయి కృష్ణ, లతోపాటు వివిధ గనుల, విభాగాల అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు..

## బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించాలి




సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 21, అక్షరం న్యూస్.

బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించి సంస్థకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యలయంలో రిసోర్స్ పర్సన్ మెప్మా సిబ్బంది తో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ బ్యాంకులో పొందిన రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని రుణాలు పొందిన వారు చెల్లించకపోవడంతో వారి సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని భవిష్యత్తులో రుణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదని ఒకసారి అర్హత కోల్పోతే మరోసారి రుణం పొందే అవకాశం పోతుందని బ్యాంకులో పొందిన రుణాలను ప్రతినెల వాయిదాల పద్ధతిలో చెల్లించి తిరిగి రుణం పొందేందుకు అర్హత కలిగి ఉండాలని సూచించారు. రుణాలు మర్చి 31 వ తేదీ లోపు చెల్లించేలా రిసోర్స్ పర్సన్ మెప్మా లు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.డి.ఎం. సి మౌనిక బ్యాంకు అధికారులు వంశీ, ఫాతిమా, మెప్మా ఆర్.పి.లు తదితరులు పాల్గొన్నారు.

## జేఎస్ఆర్ కూలింగ్ చలివేంద్రంను ప్రారంభించిన ఎంపీటీసీ జంపాల సంతోష్.



కరీంనగర్/సైదాపూర్,మార్చి21(అక్షరం న్యూస్):

మండలం లోని కొత్త బస్టాండ్ ఆవరణ లో జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్)కూలింగ్ చలి వేంద్రం ను వెంకేపల్లి ఎంపిటిసి జంపాల సంతోష్,మండల బీజేపి పార్టీ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్ రెడ్డి లు గురువారం ప్రారంబించారు.వారు మాట్లాడుతూ..వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతియేటా ఏర్పాటు చేసిన విధంగానే ఈ వేసవి కాలంలో కూడా జేఎస్ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి బస్టాండ్ వద్ద చల్లని నీటిని అందించేందుకు ఫ్రిజ్ లు ఏర్పాటు చేసినారని అన్నారు.కూలింగ్ వాటర్ చలివేంద్రం ఏర్పాటు చేసి మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చే జేఎస్ఆర్ సేవ భావానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.ఇక్కడనాయకులు నెల్లి శ్రీనివాస్, సుదర్శనచారీ,రవి,వంగ సాగర్,ప్రయాణికులు, గ్రామస్తులు,ఆటో యూనియన్ సభ్యులు ఉన్నారు.

## స్వర్ణకార సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారం



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 21, అక్షరం న్యూస్.

సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకార సంఘ ఎన్నికల్లో అధ్యక్షులుగా బ్రహ్మశ్రీ పొలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా కందుకూరి ప్రకాష్ రావులను ఏకగ్రీవంగా ఎన్నుకుని, పట్టణ స్వర్ణకార సంఘ భవనంలో నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం అధ్యక్షులు పొలాస సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కందుకూరి ప్రకాష్ రావు, పెద్దన్న కోశాధికారి కనపర్తి భాస్కరాచారి,, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి గౌరవాధ్యక్షులు బొజ్జ శంకరయ్య, ఉపాధ్యక్షులు కందుకూరి ఈశ్వరాచారి, సహాయ కార్యదర్శి వెంకటస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పోలాస ప్రదీప్ కుమార్, కార్యవర్గ సభ్యులందరికీ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు మారు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు,ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కందుకూరి పూర్ణాచారి గౌరవ అధ్యక్షులు బసవపాత్రుని వెంకట నరసయ్య,కట్ట సదానందం రంగు శ్రీనివాస్ రాజు, ముఖ్య నాయకులు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన రైతులు



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మార్చి 21, అక్షరం న్యూస్.

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాలపల్లి మండలంలో ని కూరగాయల రైతు మెండె మల్లేశం వ్యవసాయ క్షేత్రంలో గురువారం రోజు సుల్తానాబాద్ మండల రైతులు క్షేత్ర సందర్శన చేశారు. కార్యక్రమంలో భాగంగా కూరగాయలు, వాటిసాగు,లాభాల గురించి,సంప్రదాయ వరి పంటల నుండి కూరగాయల పంట కు సాగు ను మార్చడం , పంట మార్పిడి గురించి రైతులు వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జాలపల్లి మండల వ్యవసాయ శాఖ అదికారి టి. ప్రత్యూష ,సుల్తానాబాద్ మండల వ్యవసాయ శాఖ అధికారి డేవిడ్ రాజు, వ్యవసాయ ఎక్స్టెన్షన్ అధికారులు. జే.రాకేష్,కే. ప్రశాంత్ డి.ప్రత్యూష,ఎన్.సౌమ్య రాజు,ఎస్. వినీత్, డి.శ్రీ వాణి టి.రాకేష్ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శైలేందర్ కు ఘనంగా నివాళి అర్పించిన రాష్ట్ర మంత్రి



జ్యోతి నగర్ మార్చ్ 21 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తమ్ముడు సైలెందర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమనికి గురువారం రామగుండంలో రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామణ రావు, ఎసిపి రమేశ్, రామగుండం సిఐ అజయ్ బాబు డాక్టర్ బంగి అనిల్ కుమార్ స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్పోరేటర్లు హజరై సైలెందర్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఛెక్ ను అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్



జ్యోతి నగర్ మార్చ్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనికి చెందిన శివరాత్రి కనకయ్య గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చేతి వేళ్ళు కోల్పోవడంతో మెరుగైన వైద్య కోసం హాస్పటల్ లో చికిత్స పొందుతూ సహాయ నిధి కోసం కోసం దరఖాస్తు చేసుకోగా గురువారం రోజున 31200 రూపాయల చెక్ ను శివరాత్రి కనకయ్య కూతురు ఆలకుంట లక్ష్మికి అందజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ తెలిపారు. మల్లేష్ మాట్లాడుతూ బాధితుడు కనకయ్య సీఎం రిలీఫ్ ఫండ్ రావడం కోసం కృషి చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ కి మా రెండో వార్డ్ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపెల్లి మల్లేష్ అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు పెనుగొండ తిరుపతి పాల్గొన్నారు .

## మద్యం పట్టివేత...



కరీంనగర్/సైదాపూర్,మార్చి21(అక్షరం న్యూస్):మండలంలోని గ్రామాల్లోఎస్ఐ జన్ను ఆరోగ్యం సిబ్బంది తో యుక్తంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా సైదాపూర్ గ్రామా శివారులో ఒక వ్యక్తి కాటన్ డబ్బాలో మద్యం బాటిల్లను పెట్టుకొని ఉండగా అతని ఆపి చెక్ చేయగా బొమ్మనపల్లి వాసి మామిడి రాజయ్య అను అతని వద్ద 10980 లీటర్ల మద్యం బాట్టిల్లు,రూపాయలు 9900 విలువ మద్యం దొరుకగ అట్టి వాటిని సిజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తిసుకవచ్చి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఆరోగ్యం తెలిపారు.ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉన్నందున మండలంలో బెల్ట్ షాప్ లు నడిపిన,డీజేలు పెట్టిన ఎన్నికల కోడ్ ను ఉల్లంగించిన వారి పై చట్ట పరమైన చెర్యలు తీసుకుంటామని తెలిపారు.

## సీఎంఆర్ రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలి

**అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్**




పెద్దపల్లి ప్రతినిధి, మార్చి-21 అక్షరం న్యూస్

ఖరీఫ్ 2023-24 గాను సీఎంఆర్ రైస్ డెలివరీని ఏప్రిల్ 30 లోగా తప్పని సరిగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మిల్లర్లను ఆదేశించారు.గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ జిల్లాలోని రైస్ మిల్లర్లు, సంభందిత అధికారులతో ఖరీఫ్ 2023-24 సి.ఎం.ఆర్. రైస్ డెలివరీపై సమీక్షించారు.సి.ఎం.ఆర్. రైస్ డెలివరీ ఏప్రిల్ 30 లోగా పూర్తి చేయాలనీ, గడువు పెంపు ఉండదని, నిర్దేశిత సమయంలోగా మిల్లుల వారీగా తమకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయాలని అన్నారు. సీ.ఎం.ఆర్.రైస్ బాకీ ఉన్న రైస్ మిల్లర్లు సకాలంలో మిల్లింగ్ చేసి సిఎంఆర్ రైస్ అప్పగించకపోతే మిల్లర్లపై తగు చర్యలు తీసుకోవడం జరుగు తుందన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి ఏ.ప్రేమ్ కుమార్, జిల్లా మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి, డి.టి. సి.ఎస్., రైస్ మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

- ఎకరాకు పదివేల పరిహారం చెల్లిస్తాం
- పార్లమెంట్ ఎన్నికల తరవాత బిఆర్ఎస్ గల్లంతు

**మంత్రి జూపల్లి కృష్ణావావు వెల్లడి**

నిజామాబాద్,మార్చి21((అక్షరం న్యూస్

పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రాష్ట్ర ప్రభుత్వం రూ. 10 వేలు ఆర్థిక సాయం చేయాలని నిర్ణయించినట్లు లో మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మీడియాతో మాట్లాడారు.ఇటీవల కురిసిన అకాల వర్షాలతో తెలంగాణలో పలు జిల్లాల్లో రైతులకు పంట నష్టం జరిగింది. అయితే ప్రభుత్వం రైతులను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ నేతలు విమర్శిస్తున్న సమయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నదాతలకు శుభవార్త చెప్పారు. 'ఉల్టా చోర్ కొత్వాల్ కు డాంటే అన్నట్లు బీఆర్ఎస్ నాయకుల తీరు ఉంది. ప్రభుత్వం ఏర్పాటైన వారం గడువక ముందే ఇది అమలు చేయలేదు అని అధికార కాంక్షతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గల్లంతు అవుతుంది. ఒక్క సీట్ నెగ్గడం గగనమే. త్వరలో బీఆర్ఎస్ పార్టీ మూతపడుతుంది. ఇప్పటికే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున కాంగ్రెస్ లో చేరుతున్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షానికి పంటలు దెబ్బతిని రైతన్నలు నష్టపోయారు. నష్టం జరిగిన రైతులందరికీ పరిహారం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జూపల్లి వివరించారు. రైతులు ఎవరు కూడా నిరాశ నిస్పృహలకు గురికావద్దు. పంట నష్టంపై సర్వే చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. రైతన్నల ఆత్మస్థైర్యం దెబ్బతినొద్దని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది. అందుకే పంట నష్టం జరిగిన రైతులకు ఎకరానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రైతుల సంక్షేమం కోసం పంటల బీమా పథకాన్ని పునరుద్ధరిస్తున్నామని' మంత్రి జూపల్లి కృష్ణారావు వివరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అకాల వర్షాలు, వరదలు వచ్చినా, కరువు వచ్చి పంటలు దెబ్బతిన్న గత పదేళ్లలో పంట నష్టం కింద సాయం చేయలేదని.. కనీసం పంట నష్టంపై నివేదికలు కూడా తెప్పించలేదన్నారు జూపల్లి కృష్ణారావు. రైతు భరోసా పథకం ద్వారా 3.5 ఎకరాల లోపు ఉన్న రైతులకు ఇప్పటికే రూ. 4,295 కోట్లు జమ చేశామన్నారు. 69.86 లక్షల రైతులకు గాను 58.66 లక్షల మంది రైతులకు రైతు భరోసా చెల్లించారు. మిగిలిన రైతులకు వారం రోజుల్లో వారి ఖాతాల్లో నగదు జమ చేయనున్నట్లు చెప్పారు.

## హైకోర్టులో ప్రభుత్వానికి భారీ ఊరట

- గ్రూప్-1 పై స్టేను ఎత్తివేసిన హైకోర్టు
- తీర్పుతో ఎంపికైన ఉద్యోగులకు స్వాంతన
- తదుపరి విచారణ వారానికి వాయిదా

అమరావతి,మార్చి21(అక్షరం న్యూస్

హైకోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ ఊరట లభించింది. 2018 గ్రూప్ వన్ మెయిన్స్‌ను రద్దు చేస్తూ సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు చేసింది. ప్రభుత్వం వేసిన పిటిషన్ విచారించిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఇప్పటి వరకు ఎంపికైన ఉద్యోగులు విధుల్లో కొనసాగుతారని స్పష్టం చేసింది. తదపరి విచారణ వారానికి వాయిదా వేసింది. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 పరీక్ష రద్దుపై గురువారం ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టే విధిస్తూ.. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు యధావిధిగా కొనసాగుతారని డివిజన్ బెంచ్ ఊరట ఇచ్చింది.

2018 గ్రూప్ వన్ కింద 167 పోస్టులకి నోటిఫికేషన్ ఇచ్చింది ఏపీపీఎస్సీ. అయితే ఎంపికలో అవకతవకలు జరిగాయని, మూడుసార్లు మూల్యాంకన జరిగిందని కొందరు అభ్యర్థులు ఏపీ హైకోర్టుని ఆశ్రయించారు. మరోవైపు.. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ మూల్యాంకన రద్దు చేసి ఒకసారి మాత్రమే మాన్యువల్ గా మూల్యాంకన చేశామని వాదనలు వినిపించింది ఏపీపీఎస్సీ బోర్డు. ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. మే 26, 2022న ఒఖఖాఅ ప్రకటించిన ఉద్యోగుల జాబితాను తిరస్కరించింది. దీంతో.. ఆ నోటిఫికేషన్ కింద ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లలో ఆందోళన మొదలైంది. అయితే.. ఆందోళన అవసరం లేదని, అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరతామని ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ క్రమంలో సింగిల్ బెంచ్ తీర్పును ఏపీపీఎస్సీ డివిజన్ బెంచ్ ఎదుట సవాల్ చేసింది. తీర్పుపై స్టే విధించాలని కోరింది. ఈ క్రమంలో.. మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకనం చేసిన సీసీ కెమెరా ఫుటేజీలను డివిజన్ బెంచ్‌కు ఏపీపీఎస్సీ సమర్పించింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్వర్వులపై హైకోర్టు డివిజన్ బెంచ్ క్షుణ్ణంగా విచారణ జరిపింది. న్యాయస్థానం బెంచ్‌లో సభ్యులైన జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ హరినాథ్ ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను సమగ్రంగా విన్నారు. అన్ని పరిశీలించిన మీదట సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై స్టే విధించింది డివిజన్ బెంచ్. తదుపరి విచారణ వచ్చేవారానికి వాయిదా వేసింది.

# అంతర్ పంటల సాగు ద్వారా మంచి ఆదాయం





**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**లిలిముత్తారం ఒడేడు గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగులో అంతర్ పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

పెద్దపల్లి ప్రతినిధి, మార్చి- 21 అక్షరం న్యూస్

ఆయిల్ పామ్ సాగు ద్వారా మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలతో మంచి ఆదాయం లభిస్తుందని, అంతర పంటల సాగు పటిష్టంగా చేసే విధంగా అవసరమైన సహాయ, సహకారాలు వ్యవసాయ, ఉద్యనవన శాఖల ద్వారా అందిస్తామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులకు తెలిపారు.

గురువారం ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పర్యటించి ఆయిల్ పామ్ తోటలో వేసిన అంతర పంటలను పరిశీలించి, రైతులతో చర్చించి అంతర పంటల వలనకలుగుతున్న లాభాలు, ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రైతులు కలెక్టర్ కు పంట వివరాలను తెలియజేశారు. దాదాపు 110 ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట వేసి రెండు సంవత్సరాలు దాటిందని, వచ్చే సంవత్సరం దిగుబడి ఆశించే విధంగా ఉన్నదని తెలిపారు. ఆయిల్ పామ్ పరిశ్రమ ప్లాంట్ రాచపల్లిలో తొందరగా ప్రారంభిస్తే మిగతా రైతులలో నమ్మకం కలిగి చాలా మంది ముందుకు వచ్చే అవకాశం ఉన్నదని, మరింత ఎక్కువగా సాగు చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ కు తెలిపారు. ఆయిల్ పామ్ సాగుపై క్షేత్రస్థాయి పర్యటన రెండు రోజులు నిర్వహించాలని రైతులు కోరారు.అనంతరం లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రైతులకు సంపూర్ణంగా సహాయ, సహకారాలు అందిస్తామని ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును వరికి ప్రత్యామ్నాయంగా ప్రోత్సహిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగు లాభాలు, ప్రభుత్వం కల్పించే సబ్సిడీల పై వ్యవసాయ విస్తరణ అధికారులు విస్తృతప్రచారం నిర్వహిస్తారని, అదే సమయంలో రైతులు సైతం ఇతరులకు ఆయిల్ పామ్ సాగుతో వచ్చే లాభాల గురించి వివరించాలని కలెక్టర్ కోరారు.

ఆయిల్ పామ్ సాగు అంతర పంటలలో కోకో, తమలపాకు మొదలగు వాణిజ్య పంటల సాగు పై రైతులు దృష్టి సారించాలని క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా అధిక లాభం వచ్చే అంతర పంటలు, వాటి సాగు అవసరమైన నేల, పాటించాల్సిన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలని, రైతులు పండించే అంతర పంటలకు మంచి మార్కెటింగ్ ఉండే దిశగా అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని అన్నారు.

భూ సమస్యలు ఉన్న రైతులకు వాటి పరిష్కారం కోసం సమీకృత జిల్లా కలెక్టరేట్లో సహాయ కేంద్రాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేశామని, దీని ద్వారా మన దరఖాస్తు స్థితిగతులు తెలుసుకోవచ్చని, ఈ అంశాన్ని రైతులు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

ధరణి ద్వారా రైతులకు ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నా మని, 90శాతం మేర సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, కోర్టు కేసుల్లో ఉన్న భూ వివాదాలు మాత్రమే పెండింగ్ లో ఉంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

జిల్లాలో క్షేత్రస్థాయిలో అక్రమ ఇసుక రవాణా జరుగుతున్నట్లు సమాచారం అందితే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని, అక్రమ ఇసుక రవాణాను వెంటనే నియంత్రిస్తామని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని కలెక్టర్ తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్మోహన్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆ ఐదు స్థానాలపై బిఆర్ఎస్‌లో ఉత్కంఠ

- ఎటూ తేల్చుకోలేక పోతున్న గులాబీబాస్
- పోటీ చేసేందుకు పలువురు విముఖత
- అభ్యర్థుల ఎంపికపై తర్జనభర్జన
- మెదక్ స్థానంలో హరీష్‌ను నిలిపే ఆలోచన



హైదరాబాద్,మార్చి21అక్షరం న్యూస్

ఐదు లోక్‌సభ స్థానాల్లో అబ్యర్థుల ఎంపికలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ఎటూ తేల్చుకోలేక పోతున్నారు. కొందరు పోటీకి విముఖంగా ఉండడం కూడా ఓ కారణంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో అబ్యర్థుల ఎంపిక ఆలస్యం అవుతోందని అంటున్నారు. లోక్‌సభ ఎన్నికలు దగ్గర పడుతుండటంతో ఆయా పార్టీ నేతలు తమ అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో బిజీబిజీగా ఉన్నాయి. మొత్తం 17 పార్లమెంటు స్థానాలకు గానూ పలువురు అభ్యర్థులను ఇప్పటికే ఆయా పార్టీలు ప్రకటించేశాయి. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ మాత్రం లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటాలని తీవ్రంగా శ్రమిస్తోంది. ఇప్పటికే పార్టీ అధినేత కేసీఆర్ ఎంపీ అభ్యర్థుల జాబితాను ప్రకటించేశారు. అయితే ఐదు స్థానాలపై మాత్రం పార్టీలో సస్పెన్స్ కొనసాగుతోంది. మెదక్, సికింద్రాబాద్, నల్గొండ, భువనగిరి, హైదరాబాద్ స్థానాలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ ఐదు స్థానాలకు అభ్యర్థుల ప్రకటన కాస్త ఆలస్యం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. పెండింగ్ స్థానాల అభ్యర్థుల కోసం కేసీఆర్ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలుస్తోంది. నేతలు పార్టీ వీడుతుండటం కూడా అభ్యర్థుల ఎంపిక తలనొప్పిగా మారింది. నల్గొండ నుంచి బరిలో నిలపడానికి మొదట గుత్తా అమిత్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పరిశీలించింది. అయితే అమిత్ రెడ్డి పోటీకి నో చెప్పడంతో సైదిరెడ్డికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సైదిరెడ్డి కూడా బీజేపీలోకి వెళ్లడంతో అభ్యర్థి కోసం గులాబీ బాస్ తర్జనభర్జన పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నల్గొండ కోసం కంచర్ల కృష్ణారెడ్డి, కడారు అంజయ్య యాదవ్ పేర్లు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. అయితే బీఆర్ఎస్ అధినేత మాత్రం కంచర్ల కృష్ణారెడ్డి వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇక భువనగిరిలోనూ అదే పరిస్థితి నెలకొంది. భువనగిరి కోసం మొదట మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పేరును బీఆర్ఎస్ పార్టీ దాదాపు ఖరారు చేసింది. కానీ పైళ్ల కాంగ్రెస్ వైపు చూస్తుండటంతో మరో అభ్యర్థి కోసం కేసీఆర్ కసరత్తు మొదలుపెట్టారు. ప్రస్తుతం భువనగిరి రేసులో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, దూదిమెట్ల బాలరాజు ఉన్నారు. మరోవైపు సికింద్రాబాద్ నుంచి తలసాని సాయికిరణ్ పోటీకి విముఖత చూపడంతో మరో అభ్యర్థి కోసం బీఆర్ఎస్ అన్వేషణ సాగిస్తోంది. సికింద్రాబాద్ కోసం పద్మారావు, దాసోజు శ్రావణ్, రావుల శ్రీధర్ రెడ్డి పేర్లను కేసీఆర్ పరిశీలిస్తున్నారు. సికింద్రాబాద్ నుంచి పద్మారావును పోటీ చేసేందుకు బీఆర్ఎస్ ఒప్పిస్తున్నట్లు తెలుస్తోంది.అటు మెదక్ అభ్యర్థిపైనా పీటముడి ఇంకా వీడలేదు. మొదట మెదక్ కోసం ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి పేరును కేసీఆర్ పరిశీలించారని సమాచారం. వెంకట్రామిరెడ్డి పోటీకి ఆసక్తి చూపకపోవడంతో ఒంటేరు ప్రతాపరెడ్డి పేరును అధినేత పరిశీలిస్తున్నారు. అలాగే హైదరాబాదులో పోటీ నామ మాత్రమే కావడంతో మిగిలిన నాలుగు స్థానాలపైనే ఉత్కంఠ కొనసాగుతోంది. ఒకటి, రెండు రోజుల్లోనే పెండింగ్ స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉండే అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల ప్రచార వ్యూహాలను రచిస్తున్నారు. ఇకపోతే మెదక్ సీటు మరింత ప్రతిష్టాత్మకం కావడంతో ఇక్కడ గెలుపు గుర్రాలపై ఆలోచన చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమానికి ముందు నుంచి బీఆర్ఎస్ ఇక్కడ గెలుస్తోంది. 2009లో టీఆర్ఎస్ నుంచి విజయశాంతి, 2014లో మెదక్ నుంచి కేసీఆర్ ఎంపీగా గెలిచారు. మళ్లీ ఉప ఎన్నికల్లోనూ, 2019 లోక్ సభ ఎన్నికల్లోనూ కొత్త ప్రభాకర్ రెడ్డి టీఆర్ఎస్ నుంచి ఎంపీగా గెలిచారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మెదక్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజక వర్గాల్లో ఒక్క మెదక్ తప్ప..మిగతా ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ విజయం సాధించింది. ఇక్కడ సిద్దిపేట నుంచి హరీశ్ రావు, గజ్వేల్ నుంచి కేసీఆర్, దుబ్బాక నుంచి కొత్త ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలిచారు. మెదక్ లో బీఆర్ఎస్ కు మంచి పట్టు ఉన్నా ప్రస్తుతం లోక్ సభకు పోటీ చేసేందుకు ఎవర్ని బరిలోకి దింపాలనేదానిపై అధిష్టానం తర్జనభర్జనలో పడింది. లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా గెలుస్తామనుకుంటున్న స్థానాన్ని ఎలాగైనా వదులుకోవద్దని బీఆర్ఎస్ చూస్తోంది. కాంగ్రెస్ నుంచి నీలం మధు పేరు వినిపిస్తోంది. బీజేపీ నుంచి రఘునందన్ రావు బరిలో దిగారు. ఇక బీఆర్ఎస్ నుంచి మెదక్ లోక్‌సభకు తాజాగా హరీశ్ రావు లేదా కేసీఆర్ పోటీచేయాలని బీఆర్ఎస్ నేతలు కోరుతున్నారు. కీలక నేతలు బరిలో దిగితే ఖచ్చితంగా గెలుస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే హరీశ్ రావు మెదక్ నుంచి పోటీ చేస్తే పార్టీ క్యాడర్ లో జోష్ వస్తుందంటున్నారు. కేసీఆర్ కూడా హరీశ్ ను పోటీ చేసేందుకు మొగ్గుచూపిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఎవ్వరూ కాదంటే మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేరును కూడా పరిశీలిస్తున్నారు. మొత్తంగా మిగిలిన ఐదు స్థానాల్లో గులాబీ బాస్ ఎవర్ని బరిలోకి దింపుతారో అన్న ఉత్కంఠ కలుగుతోంది. ఇక నాగర్‌కర్నూలులో మాత్రం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పోటీ ఖాయమని అంటున్నారు.

# కొనసాగుతున్న బదిలీల వేటు

**అసోం, పంజాబ్‌లో పోలీస్ అధికారుల బదిలీ**

**ఆదేశాలు జారీ చేసిన కేంద్ర ఎన్నికల సంఘం**

న్యూఢిల్లీ,మార్చి21((అక్షరం న్యూస్

సార్వత్రిక ఎన్నికల వేళ కేంద్ర ఎన్నికల సంఘం బదిలీల వేటు కొనసాగిస్తోంది. తాజాగా అస్సాం, పంజాబ్‌లోని జిల్లా స్థాయి పోలీసు ఉన్నతాధికారుల్ని బదిలీ చేసింది. ప్రముఖ రాజకీయ నాయకులతో బంధుత్వం ఉన్న అధికారులను ఆ విధుల నుంచి పక్కనపెట్టామని తెలిపింది. ఆ పోస్టులు ఐఏఎస్, ఐపీఎస్ కేడర్ అధికారులకు కేటాయించినవి కావడంతో ఈ చర్యలు తీసుకుంది. అలాగే పంజాబ్, ఒడిశా, గుజరాత్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో నాన్ ఎన్‌కేడర్ జిల్లా మేజిస్ట్రేట్లు ఎస్పీలను ఇతర విభాగాలకు మార్చాలని ఆయా ప్రభుత్వాలకు సూచించింది. ఇటీవల పశ్చిమ్ బెంగాల్ డీజీపీతో పాటు 6 రాష్ట్రాల హోంశాఖ కార్యదర్శులను తప్పించిన సంగతి తెలిసిందే. వారితోపాటు రెండు రాష్ట్రాల్లో సాధారణ పరిపాలనశాఖ కార్యదర్శులను బదిలీ చేసింది. ఎన్నికలకు సంబంధంలేని విధులకు డీజీపీ రాజీవ్ కుమార్‌ను బదిలీ చేయాలని పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఈసీ ఆదేశించింది. ఆయనకు జూనియర్‌గా ఉన్న అధికారిని డీజీపీగా తాత్కాలికంగా నియమించాలని సూచించింది. ఉత్తర్‌ప్రదేశ్, బిహార్, గుజరాత్, ఝార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ హోంశాఖల కార్యదర్శులపైనా ఈసీ వేటు వేసింది. వీరంతా ముఖ్యమంత్రి కార్యాలయంతోపాటు మరో చోట విధులను నిర్వర్తిస్తున్నారని పేర్కొంది. దీనివల్ల ఎన్నికల పక్రియలో పారదర్శకత, నిష్పాక్షికతకు భంగం కలుగుతుందని భావించినట్లు వెల్లడించింది. కాగా, ఏడు దశల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే షెడ్యూల్ విడుదలైంది. ఏప్రిల్ 19న తొలివిడత పోలింగ్ జరగనుంది.

# బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్

**మోడీ వికసిత్ భారత యాడ్‌పై నిషేధం**

న్యూఢిల్లీ,మార్చి21అక్షరం న్యూస్

బీజేపీ ప్రభుత్వానికి బిగ్ షాక్.. తగిలింది. వాట్సాప్, సోషల్ మీడియాలో వస్తున్న మోదీ వికసిత్ భారత్ ప్రచారాన్ని నిలిపి వేయాలని కేంద్ర ప్రభుత్వానికి ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత... కేంద్ర ప్రభుత్వం స్వయంగా వికసిత్ భారత్ ప్రచారం చేస్తుందని.. ముఖ్యంగా వాట్సాప్ ద్వారా ఈ ప్రచారం తీవ్రంగా ఉందని.. ఇది ఎన్నికల నియమావళికి విరుద్ధం అని.. వెంటనే వాట్సాప్ ప్రచారాన్ని బంద్ చేయాలని ఎలక్షన్ కమిషన్ కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. వాట్సాప్ ద్వారా బీజేపీ ప్రభుత్వం.. వికసిత్ భారత్ పేరుతో మెసేజులు పంపిస్తుంది.. వికసిత్ భారత్ గ్రూప్ ను అన్ని ఫోన్లకు పంపిస్తుంది. వారం రోజులుగా దేశంలోని ప్రతి ఒక్కరి ఫోన్ లోని వాట్సాప్ కు ఈ మెసేజ్ వస్తుంది. వికసిత్ భారత్ పేరుతో మనకు తెలియకుండానే.. మన వాట్సాప్ లోకి వస్తున్న విషయం అందరికీ తెలిసింది. వికసిత్ భారత్ వాట్సాప్ ప్రచారంలో పలు పార్టీలు ఎన్నికల సంఘానికి కంప్లయింట్ చేశాయి. విచారణలో వాస్తవం అని తేలటంతో.. 2024, మార్చి 21వ తేదీ ఈ మేరకు ఎన్నికల సంఘం.. కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# నారా దేవాన్ష్ పుట్టినరోజు

**శ్రీవారిని దర్శించుకున్న కుటుంబం**



తిరుమల,మార్చి21(అక్షరం న్యూస్

టీడీపీ అధినేత చంద్రబాబు మనవడు నారా దేవాన్ష్ పుట్టినరోజు.. సందర్భంగా నారా కుటుంబ సభ్యులు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్నారు. నారా లోకేష్, భువనేశ్వరి, బ్రహ్మణి, దేవాన్ష్ శ్రీవారి సేవలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాన్ష్ ప్రతి పుట్టిన రోజున తిరుమలలో ఒక్కరోజు అన్న వితరణకు అయ్యే ఖర్చు రూ.38 లక్షలను టిటిడి అన్నప్రసాదం ట్రస్ట్‌కు లోకేష్ విరాళమిచ్చారు. ఉదయం అన్నప్రసాద సముదాయంలో యాత్రికులకు అల్పాహారాన్ని వడ్డించారు.

# ముంబై ఇండియన్స్ ఎంత కసితో ఉందో అర్ధమవుతోంది: అశ్విన్

హైదరాబాద్,మార్చి21(అక్షరం న్యూస్





హార్దిక్ పాండ్యా నాయకత్వంలో ముంబై ఇండియన్స్ జట్టు ఆరో టైటిల్‌పై కన్నేసిందని టీమిండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ తెలిపాడు. భారీ మొత్తం వెచ్చించి పాండ్యాను కొనుగోలు చేయడం చూస్తే.. టైటిల్ కోసం ముంబై ఎంతటి కసితో ఉందో అర్థమవుతోందన్నాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యధికసార్లు విజేతగా నిలిచిన మొదటి జట్టు ముంబై అన్న విషయం తెలిసిందే. ఐదుసార్లు ఛాంపియన్ అయిన ముంబైని గతేడాది చెన్నై సూపర్ కింగ్స్ సమం చేసింది. ఆరోసారి టైటిల్ నెగ్గాలనే లక్ష్యంతో ఈసారి ముంబై బరిలోకి దిగుతోంది. ఆర్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ%ొా% 'ముంబై ఇండియన్స్ జట్టు ఆరో టైటిల్‌పై కన్నేసింది. చాలా మంది కెప్టెన్సీ గురించి మాట్లాడుతున్నారు. అక్కని నేను మాత్రం ఆ విషయంపై స్పందించను. భారీ మొత్తం వెచ్చించి హార్దిక్ పాండ్యాను కొనుగోలు చేయడం చూస్తే.. టైటిల్ కోసం ముంబై ఎంతటి కసితో ఉందో అర్థమవుతోంది. ఒకవేళ హార్దిక్ బదులు రషీద్ ఖాన్‌ను తీసుకుంటే.. ఎవరూ ఇంతలా చర్చించరు' అని అన్నాడు.హార్దిక్ పాండ్యా తన ఐపీఎల్ కెరీర్‌ను ముంబై ఇండియన్స్‌తో ప్రారంభించాడు. 2015లో ముంబై తరఫున ఐపీఎల్‌లోకి అరంగేట్రం చేసి.. మంచి ఆల్‌రౌండర్‌గా ఎదిగాడు. ముంబై తరఫున 7 సీజన్లు ఆడిన హార్దిక్.. 2022 వేలంలో కొత్త ఫ్రాంచైజీ గుజరాత్ టైటాన్స్‌లోకి వెళ్లాడు. తన అద్భుత సారథ్యంతో గుజరాత్ జట్టుకు తొలి ప్రయత్నంలోనే టైటిల్ అందించాడు. 2023లో రన్నరప్‌గా నిలిపాడు. ఐపీఎల్ 2024కు ముందు ముంబై జట్టులోకి తిరిగి వచ్చాడు. రోహిత్ శర్మ స్థానంలో కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ సీజన్‌లో ముంబైకి కప్ అందించాలని హార్దిక్ చూస్తున్నాడు. ఐపీఎల్ 2024లో ముంబై తన తొలి మ్యాచ్‌లో మార్చి 23న గుజరాత్‌తోనే తలపడనుంది.

# బౌన్సర్ రూల్‌తో సహా ఈ ఐపీఎల్‌లో కొత్త నిబంధనలు







హైదరాబాద్,మార్చి21(అక్షరం న్యూస్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ 17 నేటి నుంచి ప్రారంభమవుతుంది. చెన్నై వేదికగా జరగనున్న ఐపీఎల్ ప్రారంభ మ్యాచ్‌లో ఆర్‌సీబీ జట్టు డిఫెండింగ్ చాంపియన్ సీఎస్‌కేతో తలపడనుంది. ఈ మ్యాచ్‌తో ఐపీఎల్‌లో రెండు కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి. ఈ నిబంధనలతో అంపైర్లు, బౌలర్లు కాస్త రిలాక్స్ అవుతారు. డెసిషెన్ రివ్యూ సిస్టమ్‌లో లోపాలను సరిచేయడానికి ఈ సంవత్సరం %ఖూా% లో స్మార్ట్ రీప్లే సిస్టమ్ ప్రవేశపెట్టారు. ఎస్ఆర్ఎస్ నిబంధన అమలుతో ఈ ఐపీఎల్‌లో థర్డ్ అంపైర్ నిర్ణయం మరింత కచ్చితం కానుంది. ఎందుకంటే దీని కోసం ఫీల్డ్‌లో మొత్తం 8 హాక్-ఐ కెమెరాలను ఉంచుతారు. వాటి ద్వారా ఫీల్డ్‌లోని అన్ని దృశ్యాలను చిత్రీకరిస్తారు. అలాగే, స్పష్టమైన చిత్రంతో హాక్-ఐ ఉపకరణాల సహాయంతో థర్డ్ అంపైర్ వెంటనే నిర్ణయాన్ని ప్రకటిస్తాడు. స్మార్ట్ రీప్లే సిస్టమ్‌ను ఉపయోగించడంతో, థర్డ్ అంపైర్ వీడియోను విభిన్న కోణాల నుంచి సమీక్షించవచ్చు. హాకీ ఆపరేటర్లు ఇక్కడ స్ప్లిట్ స్క్రీన్‌లను ఉపయోగిస్తారని దీని అర్థం. దీని నుండి, తక్షణ తీర్పు కోసం సంబంధిత సిట్యువేషన్ స్క్రీన్ సహాయం తీసుకోవచ్చు. ఉదాహరణకు, ఒక ఫీల్డర్ బౌండరీ లైన్‌లో క్యాచ్ తీసుకున్నాడనుకుందాం. ఈ సందర్భంలో, ఫీల్డర్ కాలు బౌండరీ లైన్‌ను తాకిందో లేదో తెలుసుకోవడానికి, కాలు భాగం వీడియోను వెంటనే స్ప్లిట్ స్క్రీన్‌లో తనిఖీ చేయవచ్చు. అలాగే, పాదంలో ఏ భాగం బౌండరీ లైన్‌ను తాకింది అనేది కూడా స్పష్టంగా కనిపిస్తుంది. ఐపీఎల్‌లో ఒకే ఓవర్‌లో 2 బౌన్సర్లు విసిరే అవకాశం ఉంటుంది. ఇంతకు ముందు ఒక ఓవర్‌లో 1 బౌన్సర్ మాత్రమే వేసేందుకు అనుమతి ఉండేది. ఇప్పుడు ఒకే ఓవర్‌లో రెండు బౌన్సర్లు వేసేందుకు బౌలర్లకు అనుమతి ఉంది. రెండు బౌన్సర్ల నిబంధనను అమలు చేయడం వల్ల బౌలర్లు మరింత ప్రయోజనం పొందుతారు. గతంలో ఒక ఓవర్‌లో ఒక బౌన్సర్‌ను మాత్రమే అనుమతించేవారు. 2వ బౌన్సర్‌ను అంపైర్ నో బాల్‌గా పరిగణించారు. ఇప్పుడు ఒక ఓవర్‌లో 2 బౌన్సర్లు ఉండటంతో బ్యాటర్లకు దబిడిదిబిడే. ఎందుకంటే గతంలో ఒక బౌన్సర్ ముగిసిన తర్వాత మరో బౌన్సర్ వేయరని బ్యాటర్లకు తెలుసు. కానీ ఈసారి 6 బంతుల్లో 2 బౌన్సర్లు ఉండటంతో బౌలర్లు పరిస్థితిని బట్టి బౌన్సర్‌ను ఉపయోగించుకోవచ్చు. ముఖ్యంగా ఉత్కంఠ భరిత మ్యాచుల్లో ఈ నియమం బౌలర్లకు ప్రయోజనకరంగా ఉంటుంది.ఇదిలా ఉంటే ఇటీవల ఐసీసీ తీసుకొచ్చిన స్టాప్ క్లాక్ రూల్ ను ఐపీఎల్ లో అమలు చేయడం లేదు. ఈ నిబంధన ప్రకారం ఓవర్ పూర్తికాగానే థర్డ్ అంపైర్ టైమర్ ఆన్ చేస్తాడు. 60 సెకన్ల లోపు బౌలింగ్ జట్టు మరొక ఓవర్ ప్రారంభించాలి. ఒకవేళ అలా చేయలేకపోతే ఫీల్డ్ అంపైర్ రెండు సార్లు వార్నింగ్ ఇస్తాడు. అయినా సరే సమయంలోపు ఓవర్ వేయకుంటే ఆఖరికి ఐదు పరుగుల పెనాల్టీ విధిస్తాడు. టీ20 ప్రపంచకప్ నుంచి ఈ రూల్ అమల్లోకి రావొచ్చు.

# చెపాక్‌లో ధోనికి తిరుగులేదా?

హైదరాబాద్,మార్చి21( అక్షరం న్యూస్

ఇండియన్ ప్రీమియర్ లీగ్సీజన్ 17 ప్రారంభానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. శుక్రవారం (మార్చి 22) నుంచి ప్రారంభమయ్యే ఓపెనింగ్ మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్లు తలపడనున్నాయి. చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. అంటే చెన్నై సూపర్ కింగ్స్ హెూమ్ గ్రౌండ్ లో తొలి మ్యాచ్ ఆడడం ప్లస్ పాయింట్ అవుతుంది. ఎందుకంటే ఎంఏ చిదంబరం మైదానంలో సీఎస్‌కే జట్టు కు మంచి రికార్డులున్నాయి. ముఖ్యంగా %జూఖ% ఈ గ్రౌండ్ లో %=జదీ% చేతిలో కేవలం ఒక్కసారి మాత్రమే ఓడిపోయింది. ఎంఏ చిదంబరం స్టేడియంలో ఇరు జట్లు ఇప్పటి వరకు 8 మ్యాచ్‌ల్లో తలపడ్డాయి. చెన్నై సూపర్ కింగ్స్ జట్టు 7 సార్లు గెలిచింది. %=జదీ% జట్టు ఒకసారి మాత్రమే విజయం సాధించింది. అది కూడా 2008లో. దీని తర్వాత చెన్నైలో %జూఖ%పై %=జదీ% విజయం సాధించలేదు. %జూఖ% జట్టు తమ సొంత మైదానంలో ఇప్పటి వరకు 64 మ్యాచ్‌లు ఆడింది. ఇందులో 18 మ్యాచ్‌ల్లో ఓడి 46 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. అందుకే చెన్నై సూపర్ కింగ్స్ జట్టుకు చిదంబరం మైదానం కొట్టిన పిండిలాంటిదంటారు ఫ్యాన్స్. అదే సమయంలో ఆర్‌సిబి జట్టు చెన్నై మైదానంలో మొత్తం 12 మ్యాచ్‌లు ఆడింది. 5 మ్యాచ్‌ల్లో గెలిచి 7 మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. అయితే, ఈ ఫీల్డ్‌లో టాస్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సీఎస్‌కే ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు గెలవడంలో టాస్ ప్రముఖ పాత్ర పోషించింది. చెన్నైలో ధోనీ సేన గెలిచిన 46 మ్యాచ్‌ల్లో 30 మ్యాచ్‌ల్లో సీఎస్‌కే మొదట బ్యాటింగ్ చేయడం గమనార్హం. కాబట్టి, ఇక్కడ %జూఖ%దే పైచేయి అయినప్పటికీ, టాస్ విన్ అయితే ఆశ్చర్యకరమైన ఫలితాలను ఆశించొచ్చు. కాగా సీఎస్‌కే, ఆర్‌సీబీ మధ్య మ్యాచ్ శుక్రవారం రాత్రి 7.30కు షురూ కానుంది.

## బెంగళూరు అభిమానుల ప్రేమను ఫీల్ అయ్యాం





హైదరాబాద్,మార్చి21అక్షరం న్యూస్

దాదాపు గత 17 ఏళ్ల నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు అభిమానులు అందరూ కూడా నిరీక్షణగా ఎదురు చూస్తున్న కల ఇటీవల నెరవేరింది. ఐపీఎల్ లో బెంగళూరు జట్టు టైటిల్ గెలవక పోయినప్పటికీ ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో మాత్రం రెండో సీజన్లోనే ఇది సాధ్యమైంది అన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రాయల్ చాలెంజెస్ బెంగళూరు జట్టు అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఇకపోతే ఇటీవల అటు ఆర్సిబి అన్ బాక్స్ ఈవెంట్ నిర్వహించగా.. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో టైటిల్ గెలిచిన ఆర్సిబి ఉమెన్స్ జట్టుకి ఘన స్వాగతం పలికింది మెన్స్ టీం. అయితే ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో టైటిల్ గెలిచిన ఆర్సిబి ఇక ఈసారి ఐపీఎల్ లో కూడా ఇది రిపీట్ చేస్తుందని అందరూ అనుకుంటున్నారు. కాగా ఇటీవల ఆర్సిబి అన్ బాక్స్ ఈవెంట్ లో మాట్లాడిన విరాట్ కోహ్లీ.. ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ కప్ గెలిచినప్పుడు మేము మ్యాచ్ చూస్తూనే ఉన్నాం. అప్పుడు బెంగళూరు అభిమానుల ప్రేమను ఫీల్ అయ్యాం. 11 మంది మాత్రమే కాదు బెంగుళూరు మొత్తం కప్పు గెలిచింది అన్నట్లుగా అందరూ సంబరాలు చేసుకున్నారు. ఇక ఇప్పుడు ఈ సంబరాలను డబుల్ చేసేందుకు మేము సిద్ధమవుతున్నాం అటు విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు.గత పదహారేళ్ళలో తాము ఎప్పుడూ ఇక్కడికి వచ్చిన టైటిల్ గెలవాలని దృఢ సంకల్పంతోనే బరిలోకి దిగాం. అందుకోసం ప్రతిసారి కూడా శాయ శక్తుల కృషి చేస్తూనే ఉన్నాం అంటూ కోహ్లీ తెలిపాడు. ఐపీఎల్ టైటిల్ తొలిసారి గెలిచిన ఆర్సిబి జట్టులో ఉండాలన్నది తన కోరిక. అభిమానులు ఫ్రాంచైజీ అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేను. టైటిల్ గెలిచి వీరి రుణాన్ని తీర్చుకుంటా అంటూ విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఇకపోతే ప్రస్తుతం అటు ఆర్సిబి జట్టు ఎంతో పటిష్టంగా ఉంది అని చెప్పాలి. దీంతో ఇక ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ లో మ్యాజిక్ ఐపీఎల్ లో కూడా క్రియేట్ అవుతుందని అభిమానులు అనుకుంటున్నారు.



# చెన్నై సూపర్ కింగ్స్ కొత్త కెప్టెన్ గా రుతురాజ్ గైక్వాడ్

హైదరాబాద్,మార్చి21( (అక్షరం న్యూస్

అనుకున్నదే జరిగింది. మిస్టర్ కూల్ మహేంద్ర సింగ్ ధోనికి ఇదే ఆఖరి ఐపీఎల్. దాని తగ్గట్టుగానే ఈ సీజన్ మొదలయ్యే ఒక్క రోజు ముందుగా చెన్నై సూపర్ కింగ్స్ జట్టు తన కొత్త కెప్టెన్‌ను ప్రకటించింది. కెప్టెన్సీ బాధ్యతల నుంచి ధోని తప్పుకున్నాడని ఐపీఎల్ 2024లో సీఎస్‌కే సారథ్య పగ్గాలను.. ఆ జట్టు ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ చేపట్టనున్నాడు. తాజాగా ఐపీఎల్ ట్రోఫీతో 10 జట్ల కెప్టెన్ల ఫోటోలు దిగగా.. అందులో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ధోని స్థానంలో రుతురాజ్ గైక్వాడ్ కనిపించాడు. అటు ఐపీఎల్ అధికారిక ట్విట్టర్ కూడా చెన్నై కొత్త రుతురాజ్ అని అఫీషియల్‌గా ప్రకటించింది. మరోవైపు పంజాబ్ కింగ్స్ వైస్ కెప్టెన్ జితేష్ శర్మ అని కూడా వెల్లడించింది.42 ఏళ్ల మహేంద్ర సింగ్ ధోని.. 2008లో ఐపీఎల్ మొదటి సీజన్ దగ్గర నుంచి చెన్నై సూపర్ కింగ్స్‌కు కెప్టెన్‌గా కొనసాగుతూ వచ్చాడు. 12సార్లు ప్లేఆఫ్స్, 10సార్లు ఫైనల్స్‌కి ధోని సారథ్యంలోనే సీఎస్‌కే చేరింది. 2022 సీజన్ ప్రారంభంలో రవీంద్ర జడేజాకు చెన్నై పగ్గాలు అప్పగించాడు ధోని.. అయితే ఆ నిర్ణయానికి వ్యతిరేకత రావడంతో సరిగ్గా ఎనిమిది మ్యాచ్‌ల అనంతరం తిరిగి పగ్గాలు చేపట్టాడు మిస్టర్ కూల్. ఇప్పటిదాకా ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్‌ను 212 మ్యాచ్‌లకు సారథ్యం వహించి.. 128 విజయాలు అందించాడు ధోని. అలాగే 82 మ్యాచ్‌ల్లో ఓటమి ఎదుర్కొంది సీఎస్‌కే. గత సీజన్‌లో గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఫైనల్‌లో అద్భుత విజయాన్ని సాధించి చెన్నైకి ఐదో ఐపీఎల్ టైటిల్ అందించాడు ధోని. దానితో చెన్నై మొత్తంగా టీ20 టోర్నమెంట్లలో ఏడు ట్రోఫీలు అందుకుంది. కాగా, ఆగష్టు 15, 2020లో ధోని అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్‌మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. ధోని సారథ్యంలోనే 2007లో టీ20 వరల్డ్‌కప్, 2011లో వన్డే ప్రపంచకప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకుంది టీమిండియా.

## ఐపీఎల్ లీగ్ నుంచి తప్పుకోనున్న ఆడం జంపా

హైదరాబాద్,మార్చి21( (అక్షరం న్యూస్ ఐపీఎల్ ఆరంభానికి మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉంది. ఈ క్రమంలో ఒక జట్టు తర్వాత ఒక జట్టు షాక్ ల మీద షాక్ లు ఇస్తున్నాయి. ఇప్పటికే సీఎస్కే బౌలర్ మహీష్ పతిరణ గాయం కారణంగా ఐపీఎల్ ఆరంభ మ్యాచ్ లకు దూరం కానుండగా.. తాజాగా రాజస్థాన్ జట్టుకు ఎదురుదెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా స్పిన్నర్ ఆడం జంపా లీగ్ నుంచి తప్పుకొంటున్నట్లు సమాచారం తెలుస్తోంది. వ్యక్తిగత కారణాల వల్ల ఈ ఐపీఎల్ కు దూరం కానున్నాడు. కాగా.. ఈ విషయాన్ని రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంఛైజీ మేనేజర్ తెలిపారు.ఐపీఎల్-2023 మినీ వేలంలో ఆడం జంపాను రాజస్తాన్ రాయల్స్ రూ. 1.50 కోట్లకు కొనుగోలు చేసింది.

## శ్రీవారి దర్శనం అంటే ఎంతో ఇష్టం

- అందుకే మోకాళ్లతో నడిచి వెళ్లాను
- నటి జాన్వీకపూర్ వెల్లడి



హైదరాబాద్,మార్చి21( (అక్షరం న్యూస్

శ్రీదేవి కుమార్తె, బాలీవుడ్ యువనటి జాన్వీకపూర్ కు దైవభక్తి మెండు. తరచూ ఆమె తిరుమల సందర్శిస్తుంటారు. తన పుట్టినరోజును పురస్కరించుకుని మార్చి 6న స్నేహితులతో కలిసి తిరుమల స్వామి సేవలో పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఓ వీడియోను ఒరీ తాజాగా నెటిజన్లతో పంచుకున్నారు. తిరుమల టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు. ఆమెతోపాటు స్నేహితులు శిఖర్ పహారియా, ఒరీతో కలిసి అలిపిరి నుంచి కాలి నడకన శ్రీవారి సన్నిధి చేరుకున్నారు. మధ్యలో మోకాళ్ల పర్వతం దగ్గర ఆమె కొంతదూరం మోకాళ్లపై నడిచారు. తదుపరి స్వామిని దర్శించుకున్నారు. ఈ విషయాన్ని జాన్వీ స్నేహితులు శిఖర్, ఒరీ ఇన్ స్టాగ్రామ్ వేదికగా ఓ వీడియో ద్వారా చెప్పారు. తిరుమల అడ్వెంచర్ టూర్ ఎలా జరిగిందో అందులో తెలియజేశారు.చెన్నైలోని జాన్వీ నివాసం నుంచి కారులో మూడు గంటలు ప్రయాణించి తిరుపతి చేసుకున్నామన్నారు. అనంతరం జాన్వీ బంధువులతో కలిసి నడక దారిన తిరుమల చేరుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జాన్వీ మాట్లాడుతూ 'ఇప్పటికి 50సార్లు తిరుమల వచ్చి శ్రీవారిని దర్శించుకున్నానని, ఈ దేవాలయం అంటే తనకు ఎంతో ఇష్టమని జాన్వీ చెప్పారు. రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు తెరకెక్కిస్తోన్న చిత్రంలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనున్న విషయం తెలిసిందే. బుధవారం ఈ సినిమా అట్టహాసంగా ప్రారంభమైంది. పూజా కార్యక్రమం అనంతరం జాన్వీకపూర్, ఆమె తండ్రి బోనీ కపూర్, ఇతర చిత్రబృందం రామ్‌చరణ్ నివాసంలో సందడి చేశారు. చరణ్‌తో సరదాగా మాట్లాడారు. దీనికి సంబంధించిన ఫొటోలను జాన్వీ ఇన్‌స్టాలో షేర్ చేశారు.

## జపాన్‌లో స్వల్ప భూకంపం

**28వ ఫ్లోర్‌లో బిక్కుబిక్కుమంటూ రాజమౌళి**




'ఆర్‌ఆర్‌ఆర్'స్పెషల్ స్క్రీనింగ్‌లో భాగంగా చిత్ర దర్శకుడు రాజమౌళి ఆయన తనయుడు కార్తికేయ, నిర్మాత శోభూ యార్లగడ్డ ఇటీవల జపాన్‌కు వెళ్లిన సందర్భంలో... వారు బసచేసిన ప్రాంతంలో భూకంపం సంభవించింది. భూప్రకంపనల వల్ల తాను భయాందోళనలకు గురయ్యానని కార్తికేయ ట్వీట్ చేశారు. భూకంపం అలర్ట్‌కు సంబంధించిన ఫొటో షేర్ చేసిన ఆయన.. జపాన్‌లో ఇప్పుడే భూకంపం వచ్చింది. నేను 28వ ఫ్లోర్‌లో ఉన్నా. భూమి కంపించడం చూసి కొద్ది క్షణాల్లో భూకంపమని అర్థమైంది. నేను చాలా భయపడ్డా. కానీ, నా చుట్టూ ఉన్న జపాన్‌వాసులు ఎలాంటి కంగారు లేకుండా.. ఏదో వర్షం పడుతున్నట్లు ఏమాత్రం చలించలేదని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిని చూసిన నెటిజన్లు.. స్క్రీనింగ్ అయిపోయింది కదా. ఇండియా వచ్చేయండి, అక్కడ అంతా బాగానే ఉందా అని కామెంట్స్ చేస్తున్నారు. 5.3 తీవ్రతతో గురువారం ఉదయం జపాన్‌లో భూకంపం వచ్చింది. రామ్‌చరణ్, జూనియర్ ఎన్టీఆర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఆర్‌ఆర్‌ఆర్'. దీనిని దర్శకుడు రాజమౌళి తెరకెక్కించారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రికార్డులు సృష్టించింది. మార్చి 18న జపాన్‌లో ఈ సినిమా స్పెషల్ స్క్రీనింగ్ వేశారు. ఈ స్క్రీనింగ్‌లో రాజమౌళి పాల్గొన్నారు. అక్కడి వారు తనపై చూపించిన ప్రేమాభిమానాలను ఉద్దేశించి ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. జపాన్‌వాసులు 'ఆర్‌ఆర్‌ఆర్' చిత్రాన్ని ఎంతగానో ఆదరిస్తున్నారు. అక్కడి ప్రజలు తమకు ఇష్టమైనవారికి 'ఆర్గామి క్రేన్స్'ను బహూకరించడం సంప్రదాయం. ఈ చిత్రాన్ని వీక్షించిన 83 ఏళ్ల వృద్ధురాలు నాకు దానిని ఆప్యాయంగా ఇచ్చారు. అందుకోసం థియేటర్ బయట ఆమె కొన్ని గంటలు ఎదురుచూశారు. వారి అభిమానానికి కృతజ్ఞతలు అని పేర్కొన్నారు.

# లంబసింగి దివి అందాల ఆరతబోత



హైదరాబాద్,మార్చి21((అక్షరం న్యూస్

తెలుగు రియాలిటీ షో బిగ్ బాస్ ఇంట్లోకి వెళ్లిన తరువాత నటి దివికి మంచి పేరు ప్రఖ్యాతులు వచ్చాయి. మెగాస్టార్ చిరంజీవి దివికి ప్రసంశలు ఇవ్వటమే కాకుండా, బిగ్ బాస్ షో ఫైనల్ కి ప్రత్యేక అతిధిగా హాజరయి దివికి తన చిత్రంలో ఒక మంచి పాత్ర ఇస్తాను అని అన్నారు. తాను అన్నమాటకి తిరుగులేదని అందుకు తన సినిమా 'గాడ్ ఫాదర్' లో దివికి ఒక మంచి పాత్ర కూడా ఇచ్చారు. ఆ సినిమా తరువాత దివి చిన్న చిన్న పాత్రలు చేస్తూ ఈమధ్యనే విడుదలైన 'లంబసింగి' అనే సినిమాలో కథానాయిక పాత్ర పోషించింది. ఈ సినిమా అరకు దగ్గర వున్న లంబసింగి గ్రామ నేపథ్యంలో వచ్చిన సినిమా. ఇందులో దివి ఆ వూర్లో ప్రజలందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ, సహాయం చేస్తూ, ప్రజల తరపున ప్రశ్నిస్తూ తన తండ్రితో అదే వూర్లో జీవనం సాగించే పాత్ర. అదే వూరికి కొత్తగా కానిస్టేబుల్ ఉద్యోగంలో జాయిన్ అయిన ఒక అబ్బాయి దివిని చూసిన మొదటి క్షణంలోనే ప్రేమించేస్తాడు, ఆమెనే పెళ్లి చేసుకోవాలని అనుకుంటాడు. ఆమె సాధారణ యువతి, ఆమె ఆ వూర్లో ప్రజలకి తన వంతు సాయం చేస్తూ, ముఖ్యంగా వైద్యంలో అక్కడ ఆసుపత్రిలో సేవలు చేస్తూ ఉంటుంది అనుకుంటాడు. ఆ కానిస్టేబుల్ పనిచేస్తున్న ఆ వూరు పోలీసు స్టేషన్ పై ఒకరోజు నక్సలైట్స్ వచ్చి దాడిచేసి స్టేషన్ లో వున్న తుపాకులను పట్టుకొని పారిపోతారు. అప్పుడు డ్యూటీలో లో ఆ కుర్ర కానిస్టేబుల్ వాళ్లలో దివి ఉండటం చూసి షాకవుతాడు. సాధారణంగా, మామూలుగా కనిపించే యువతీ ఒక నక్సలైట్ అని తెలుసుకొని, అతను ఏమి చేసాడు, చివరికి ఏమైంది అనేది ఆ సినిమా కథాంశం. దివి పాత్రలో రెండు వైవిధ్యమైన కోణాలున్నాయి. ఈ సినిమాలో ఆమె మేకప్ ఏమీ లేకుండా నటించడమే కాకుండా, తన నటనతో అందరినీ మెప్పించింది, ప్రశంశలు కూడా పొందింది. ముఖ్యంగా నక్సలైట్ గా దివి చేసిన పాత్ర అందరినీ మెప్పిస్తుంది.కథానాయిక గా ఎదిగిన దివికి ఈ 'లంబసింగి' సినిమాతో ఇంకా మంచి పాత్రలు వస్తాయని అనుకుంటున్నారు. ఆమె తన సాంఘీక మాధ్యమంలో పెట్టిన తన ఫోటోలు. సాగర తీరంలో తన అందాలను ప్రదర్శిస్తూ వున్న ఫోటోలను ఆమె పోస్ట్ చేసింది. ఆ ఫోటోలకి నెటిజన్స్ కామెంట్స్ కూడా బాగా ఇస్తున్నారు. ఒక నెటిజెన్ అయితే 'దివి లో పుట్టల్సింది దారి తప్పి భువి లో పుట్టినవే నువ్వు' అని ఒక కామెంట్ పెట్టారు. దివి చీరలో తన అందాలను సముద్ర తీరంలో ప్రదర్శించిన ఫోటోలను అభిమానుల కోసం పెట్టారు, అవి ఇప్పుడు వైరల్ అవుతున్నాయి.

# అల్లు అర్జున్‌కు 25 మిలియన్ల ఫ్యాన్స్ ఫాలోయింగ్



హైదరాబాద్,మార్చి21( (అక్షరం న్యూస్

స్టార్ హీరో అల్లు అర్జున్‌కు ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ మామూలుగా లేదు. 'పుష్ప' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్నారు. సోషల్ మీడియాలోనూ ఈ ఐకాన్ స్టార్‌ను కోట్ల మంది ఫాలో అవుతున్నారు. తాజాగా ఇందులో బన్నీ సరికొత్త రికార్డును సొంతం చేసుకున్నారు. తన ఇన్‌స్టాలో ఫాలోవర్స్ ఏకంగా 25 మిలియన్లకు చేరుకున్నారు. ఇంతమంది ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న తొలి దక్షిణాది నటుడు అల్లు అర్జున్ కావడం విశేషం. ఆ తర్వాత స్థానంలో విజయ్ దేవరకొండ (21.3 మిలియన్లు), మూడో స్థానంలో రామ్ చరణ్ (20.8) ఉన్నారు. ఈ విషయాన్ని తెలుపుతూ బన్నీ పోస్ట్ పెట్టారు. 'ఎప్పటికీ కృతజ్ఞతలు'అని రాసుకొచ్చారు. దీంతో అభిమానులు ఖుష్ అవుతున్నారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప2'లో నటిస్తున్నారు. ఘన విజయాన్ని అందుకుని అవార్డులను సొంతం చేసుకున్న 'పుష్ప'కు సీక్వెల్‌గా 'పుష్ప 2'కు తెరకెక్కుతోంది. రష్మిక కథానాయిక. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. దీని షూటింగ్ యాగంటిలో జరుగుతోంది. అక్కడ హీరోహీరోయిన్లపై కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. భారీ అంచనాల మధ్య ఆగస్టు 15న విడుదల కానుంది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అల్లు అర్జున్ ఈ సీక్వెల్ గురించి మాట్లాడుతూ.. 'మొదటి భాగంతో పోలిస్తే ఈ చిత్రంలో పాత్రలు వాటి మధ్య సంఘర్షణ మరింత బలంగా ఉంటుంది. ముఖ్యంగా పుష్పరాజ్, భన్వర్ సింగ్ షెకావత్‌ల క్యారెక్టరైజేషన్, తెరపై వాటి ఎగ్జిక్యూషన్, వారికి ఎదురయ్యే పరిస్థితులు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ఈ సినిమా తర్వాత చాలా ఆసక్తికర ప్రాజెక్ట్‌లు వరుసలో ఉన్నాయి' అని పేర్కొన్నారు.

# రామ్‌చరణ్ మూవీలో విలన్‌గా సంజయ్

హైదరాబాద్,మార్చి21((అక్షరం న్యూస్

రామ్‌చరణ్ హీరోగా బుచ్చిబాబు సానా దర్శకత్వంలో కొత్త సినిమా బుధవారం పూజా కార్యక్రమాలతో పట్టాలెక్కింది. ఈ చిత్రానికి సంబంధించి ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. బాలీవుడ్‌కు చెందిన ప్రముఖ నటుడు సంజయ్‌దత్ ప్రతినాయకుడిగా కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే చిత్రబృందం ఆయన్ని సంప్రదించినట్లు సమాచారం. కథ, తన పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండటంతో ఆయన ఓకే అన్నారని కథనాలు వెలువడుతున్నాయి. దీనిపై ఎటువంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. మరోవైపు, 'కేజీయఫ్ 2', 'లియో'లో సంజయ్ విలన్‌గా కనిపించారు. ఆయా చిత్రాలతో ఆయన తెలుగువారికీ చేరువయ్యారు. ప్రస్తుతం రామ్ నటిస్తోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో కీలకపాత్ర పోషిస్తున్నారు. 'ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు దర్శకత్వం వహిస్తోన్న చిత్రమిది. స్పోర్ట్స్ డ్రామాగా... గ్రామీణ నేపథ్యంలో సాగే కథతో ఇది సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. రామ్‌చరణ్‌కు జోడీగా జాన్వీకపూర్ కనిపించనున్నారు. శివరాజ్‌కుమార్ కీలకపాత్ర పోషిస్తున్నారు. రెహమాన్ స్వరాలు అందించనున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు కలిసి నిర్మిస్తున్నాయి. త్వరలోనే రెగ్యులర్ షూట్ మొదలుకానుంది. రామ్‌చరణ్ ప్రస్తుతం 'గేమ్ ఛేంజర్' పనుల్లో బిజీగా ఉండగా, 'దేవర' కోసం జాన్వీ వర్క్ చేస్తున్నారు.



## సైతాన్ విజయంపై జ్యోతిక ఆనందం

హైదరాబాద్,మార్చి21( (అక్షరం న్యూస్

దక్షిణాది కథానాయిక జ్యోతిక 25 ఏళ్ల తర్వాత బాలీవుడ్‌లో చేసిన సినిమా 'సైతాన్'. ఇందులో ఆమెతో పాటు అజయ్‌దేవగణ్ , ఆర్.మాధవన్ కీలక పాత్రల్లో నటించారు. వికాశ్ భల్ దర్శకత్వం వహించిన ఈ సినిమా మార్చి 8న విడుదలై మంచి వసూళ్లు రాబడుతోంది. బాక్సాఫీస్ వద్ద 150 కోట్ల మైలురాయిని అధిగమించిందని ట్రేడ్ వర్గాల సమాచారం. ఈ సినిమా విజయం సందర్భంగా నటి జ్యోతిక ఇన్‌స్టాగ్రామ్‌లో చిత్రబృందంతో ఉన్న వీడియో షేర్ చేస్తూ ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. 'శైతాన్ అంచనాలు నిజం చేస్తూ విజయం సాధించింది. చిత్రబృందానికి అభినందనలు. కొన్ని సినిమాలు గమ్యస్థానాలు మాత్రమే. కానీ ÷తాన్ జ్ఞాపకాలు, సృజనాత్మకత, ప్రతిభ ముఖ్యంగా చిరకాల స్నేహితులతో చేసిన ప్రయాణం. ఇంత గొప్ప చిత్రంలో భాగం అయినందుకు సంతోషంగా ఉంది. నిర్మాణ సంస్థలు అజయ్‌దేవగణ్ ఫిల్మ్స్, పనోరమా స్టూడియోస్, జియో స్టూడియోస్‌కు కృతజ్ఞతలు అని జ్యోతిక పేర్కొన్నారు. కబీర్(అజయ్ దేవగణ్) తన కుటుంబంతో కలిసి సరదాగా గడిపేందుకు ఫామ్‌హౌస్‌కు వెళ్తాడు. దారి మధ్యలో దాబా వద్ద వనరాజ్ (ఆర్. మాధవన్) పరిచయమవుతాడు. అయితే అదేరోజు రాత్రి కబీర్ ఫామ్‌హౌస్‌కు వచ్చి ఫోన్ ఛార్జింగ్ అయిపోయిందని ఛార్జర్ కావాలని అడుగుతాడు. అలా ఆ ఇంట్లోకి ప్రవేశించిన వనరాజ్, కబీర్ కుమార్తె జాన్వీ(జాంకీ)ని హిప్నటైజ్ చేస్తాడు.



## ధైర్య సాహసాలు ప్రదర్శించిన చుంచుపల్లి ఎస్ ఐ



**మార్చి 21 అక్షరం న్యూస్:** రాత్రి 09:00 గంటలకి చుంచుపల్లి తండా కి చెందిన బుక్య మంగత్య అనే వ్యక్తి ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీక్ అయ్యి ఇళ్ళు కలిపోతుంటే స్థానిక చుంచుపల్లి ఎస్సై గడ్డం ప్రవీణ్ కుమార్ సమాచారం ని తెలుసుకొని వెంటనే తన సిబ్బంది తో బయలుదేరి అక్కడకి చేరుకొని ప్రజలు అంతా ఆందోళన లో ఉంటే సమయ స్ఫూర్తి ని ప్రదర్శిచి కర్ర సహాయంతో గ్యాస్ సిలిండర్ ను వెంటనే ఆఫ్ చేసి చుట్టుపక్కల ఇళ్లకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ధైర్యంగా సిలిండర్ ని ఆఫ్ చేశారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య




**జనగామ జిల్లా /రఘునాథపల్లి:/( అక్షర0 న్యూస్) 21 :** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రంలో గురువారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం .. రఘునాథపల్లికి చెందిన కొత్తూరు కార్తిక్ (28) కూలీ నాలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. కొన్నాళ్లుగా ఆర్థిక ఇబ్బందులు పడుతూ జీవితంపై విరక్తి చెందిన కార్తిక్ రాత్రి ఇంట్లోనే ఉరేసుకున్నాడు. మృతుడికి బార్య శ్యామలతో పాటు రెండేళ్ల కూతురు ఉంది.

## చర్చలు సఫలం... కాంగ్రెస్ లోకి బొలిశెట్టి....?



**భద్రాద్రి కొత్తగూడెం, పినపాక, మార్చి 21(అక్షరంన్యూస్ ):** పినపాక నియోజకవర్గం భారతీయ రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు బొలిశెట్టి నరసింహారావు ఆ పార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామాను జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావుకు పంపిన బొలిశెట్టి నర్సింహారావు. పినపాక లో బలమైన బీసీ నాయకుడుగా పేరు ఉన్న బొలిశెట్టి తన అనుచరులతో భారీ ఎత్తున త్వరలో కాంగ్రెస్ లో చేరే అవకాశం.? ఉందని సమాచారం.

## ప్రెస్ అకాడమీ ఛైర్మన్ ను కలిసిన అశోక్ స్టాలిన్



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 21/అక్షరం న్యూస్:** హైదరాబాద్ లో నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్ స్టాలిన్ గురువారం నాడు మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ మాట్లాడుతూ..శ్రీనివాస్ రెడ్డి భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. పాత్రికేయులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిదిగా ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి,ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను ప్రజలకు తెలిసేలా పత్రికలు ఎంతో కృషి చేస్తాయని తెలిపారు. అంతటి ప్రాధాన్యత ఉన్న ప్రెస్ అకాడమీ కి ఛైర్మన్ అవ్వడం ఎంతో సంతోషకరమని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## భాదిత కుటుంబానికి ఎమ్మెల్యే కడియం పరామర్శ



**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), మార్చి 21:** మండలంలోని వెల్ది గ్రామంలో విద్యుత్తు షాక్ కు గురై మృతి చెందిన బర్మ రవి కుటుంబ సభ స్యలను ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం పరామర్శించి ఓదార్చారు. అంతకు ముందు రవి పార్థీవ దేహానికి ఎమ్మెల్యే పులమాల వేసి నివాళులర్పించారు. అలాగే మండలంలోని కుర్చపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన వట్టిపల్లి. విజయరాజి రెడ్డిని పరామర్శించారు. ఎమ్మెల్యేతో మాజీ జడ్పీటీసీ మారజోడు రాంబాబు, చెంచు రమేష్, ఉప్పలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలి...

**- డిఆర్డిఓ పురుషోత్తం....**




**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 21/అక్షరం న్యూస్:** ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఆర్డిఓ పురుషోత్తం అన్నారు. గురువారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో( సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్) అనే కార్యక్రమం పై విద్యార్థులకు డిఆర్డిఓ పురుషోత్తం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి 18 సంవత్సరాలు నిండిన విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకోవాలని,వివిధ స్థాయిలలో జరిగే ఎన్నికల్లో నిష్పక్షపాతంగా,నిజాయితీగా ఓటు హక్కును ఉపయోగించుకోవాలని,ఓటర్ చైతన్యమే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేస్తుందని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల ప్రక్రియపై అవగాహన పెంచుకోవాలని,ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా తమ తల్లిదండ్రులు ఓటు హక్కును వినియోగించుకునెలా తెలియజేయాలని పేర్కొన్నారు. ఓటు హక్కు పవిత్రమైనదని దానిపై అవగాహన పెంచుకొని నవ సమాజ నిర్మాణానికి తోడ్పడాలని ఈ సందర్భంగా వారు విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దామోదర్, డిపిఎం రాజు,ఏపీఎం రాజీర్,సిసి వెంకటనారాయణ, అశోక్ పాల్ తదితరులు పాల్గొన్నారు..

# ఏటీఎం దొంగతనాలు సైబర్ క్రైమ్‌పై బ్యాంకర్స్‌తో సమావేశం



**పెద్దపల్లి ప్రతినిధి మార్చి 21 అక్షరం న్యూస్:** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. ఏటీఎం దొంగతనాలు, సైబర్ క్రైమ్స్ నివారణపై చర్చించారు. ఈ సందర్భంగా ఏసిపీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్, పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలో ఏటీఎం దొంగతనాలు, సైబర్ క్రైమ్స్, ఏటీఎం చీటింగ్ జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పెద్దపల్లిలో బ్యాంకర్ల సమావేశం ఏర్పాటుచేసి, చర్చించడం జరిగిందన్నారు. ప్రజలు ఎంతో కష్టపడి సంపాదించి, దాచుకున్న సొమ్మును ఎక్కడో ఉన్న దొంగలు సెల్ ఫోన్ ద్వారా మరియు ఏటీఎంల నుండి దోచుకుంటున్నారని తెలిపారు. దొంగతనాలను అరికట్టేందుకు మేథోమథనం నిర్వహించడం జరిగిందన్నారు. బ్యాంకర్లు గొప్ప సూచనలు, సలహాలు ఇచ్చారని తెలిపారు. ఎలాంటి ఏర్పాట్లు చేస్తే దొంగతనాలు నివారించవచ్చు, అనే విషయంలో చర్చించి, ఆత్మ పరిశీలన చేసుకోవడం జరిగిందన్నారు. పిలవగానే వచ్చి సలహాలు, సూచనలు ఇచ్చిన బ్యాంకర్లకు ధన్యవాదాలు తెలిపారు. పెద్దపల్లి సిఐ ఆర్. కృష్ణ మాట్లాడుతూ ఏటీఎం దొంగతనాలు రాత్రి సమయాల్లో జరుగుతున్నాయని, ఏటీఎం పరిసరాలలో రెండు నైట్ విజన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఏటీఎం అటెండ్ చేసిన క్రైమ్ అవుతుందని, టచ్ చేస్తే అలారం రావాలని, కానీ చాలా చోట్ల వర్కింగ్ కండిషన్ లో ఉండడం లేదని, కండిషన్లో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. తాను స్వయంగా ఏటీఎంలను సందర్శిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై లక్ష్మణ్ రావు, బ్యాంక్ అధికారులు చేగొండ వెంకటేశం, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మోడీ గాలితో.. బిజెపి గట్టి పోటీ..

**- పెద్దపల్లి పార్లమెంట్ బరిలో... మాజీ మంత్రిని ఢీకొనబోతున్న యువ నేత...**







**జ్యోతి నగర్ మార్చ్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు కరారయ్యారు. భారత రాష్ట్ర సమితి మాజీ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను బరిలో దించింది. బిజెపి పార్టీ మాజీ కాంగ్రెస్ నాయకుడు గోమాస శ్రీనివాస్ కు టికెట్ కేటాయించింది. చివరగా కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి వెంకటస్వామి మనవడు వివేక్ కుమారుడు గడ్డం వంశి టికెట్ కట్టబెట్టింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేయడానికి ఒక్క నాయకుడు లేకపోవడంతో మాజీ మంత్రి చంద్రశేఖర్ ను బరిలో దించింది. అప్పుడు జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటేష్ నేతకాని విజయం సాధించారు రెండవ స్థానంలో కాంగ్రెస్ విలువగా లక్షలు ఓట్లతో బిజెపి మూడో స్థానాన్ని సరిపెట్టుకుంది ఈ ఎన్నికల్లో పరిస్థితి మారింది కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది ఈ పార్టీ టికెట్ కోసం అనేక మంది పోటీ పడ్డారు కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఉన్న గోమాస శ్రీనివాస్ కూడా టికెట్ కోసం ప్రయత్నం చేసి తనకు రాదని తెలిసి బిజెపి టికెట్ కోసం ప్రయత్నించి సఫలమయ్యారు. 2009లో అప్పటి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి చేతిలో ఆయన ఓడిపోయారు అయినప్పటికీ రెండు లక్షల 54 వేల ఓట్లు సాధించారు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఆయన ద్వితీయ స్థానంలో నిలిచారు. బిజెపి పార్టీ గోమాస శ్రీనివాస్ కు టికెట్ కేటాయించడానికి నేత కానీ ఓటర్లు కూడా కారణం. గత ఎన్నికల్లో వెంకటేష్ నేతకాని విజయం సాధించారు. ప్రస్తుతం ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరినప్పటికీ టికెట్ దక్కలేదు. పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం లో రామగుండం పెద్దపల్లి మంథని చెన్నూరు బెల్లంపల్లి మంచిర్యాల ధర్మపురి నియోజకవర్గాలు ఉన్నాయి. ధర్మపురి లో మూడుసార్లు ఎమ్మెల్యేగా ఈశ్వర్ విజయం సాధించారు అదేవిధంగా మేడారం రామగుండంలో కూడా ఆయన రెండు సార్లు విజయం సాధించారు. ఈ రెండు నియోజకవర్గాల్లో కొప్పుల ఈశ్వర్ కు మంచి పట్టు ఉంది అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్ ధర్మపురిలో ఓడిపోయారు. ప్రస్తుతం ఏడూ అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థులే విజయం సాధించారు. ఈ ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం కాంగ్రెస్ పార్టీకి సవాల్గా మారుతుంది. ప్రధానంగా జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ఇది ముఖ్యమైన సవాలుగా నిలువబోతోంది. ఇకపోతే చెన్నూరు బెల్లంపల్లిలో సొంత తండ్రి పెదనాన్న గడ్డం వంశి కి పూర్తి సహకారం అందిస్తారు. రామగుండం పెద్దపల్లి ధర్మపురి మూడు నియోజకవర్గాల్లో కూడా వివేక్ వెంకటస్వామి పట్ల అభిమానం ఉంది. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో అధికారం చేపట్టడానికి తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక సీట్లు గెలిపించే విషయంలో ఎమ్మెల్యేలు చిత్తశుద్ధితో పనిచేయడానికి సిద్ధంగా ఉండటం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీ కి కలిసి వస్తుంది. ఇకపోతే బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కు నేతకాని మెహర్ ఓట్లు దాదాపు రెండున్నర లక్షలు సాలిడ్ గా పడి... నరేంద్ర మోడీ హవా తోడైతే గెలుపు ఆయనదేనని బిజెపి వర్గాలు భావిస్తున్నాయి. అనూహ్యంగా పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో బిజెపి గాలి కూడా వీస్తోంది. మాజీ మంత్రి కోప్పుల ఈశ్వర్ సౌమ్యుడు రామగుండం పెద్దపల్లి ధర్మపురిలో ఆయనకు సానుభూతిపరులు పార్టీ క్యాడర్ సింగరేణి కార్మికులు మద్దతు పలికే అవకాశం ఉంది. కానీ టిఆర్ఎస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోతూ ఉండడం ఆయనకు మైనస్ గా మారే అవకాశం ఉంది. మొత్తానికి పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నికల ఆసక్తికరంగా మారాయి. 2019లో జరిగిన ఎన్నికల్లో పోటీకి సరైన అభ్యర్థులే దొరకని తరుణంలో ఈసారి ఎన్నికలు అత్యంత ప్రాధాన్యత సంతరించుకున్నాయి . పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో మూడు ఎస్సీ నియోజకవర్గాలు ఉండడం కూడా.. ఎస్సీ లోని మాల మాదిగ ఓటింగ్ కూడా ప్రాధాన్యత సంతరించుకుంటుంది. ఈ మూడు పార్టీల్లో మాదిగలకు సీటు లేకపోవడంతో మాదిగ ఓట్లు ఎటుపడతాయి అనేది చర్చనీయాంశంగా మారింది.

# రామగుండం ఎన్టిపిసిలో పర్యటించిన రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్



**జ్యోతి నగర్ మార్చ్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్ టి పి సి వెస్ట్రన్ రీజియన్ వన్ సౌత్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్ ప్రకాష్ గురువారం ఎన్టిపిసి రామగుండంలో పర్యటించారు. వీఐపీ అతిథి గృహం వద్ద ఆయనకు రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు స్వాగతం పలికారు. అనంతరం ఆయన 1600 మెగావాట్ల తెలంగాణ రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ సందర్శించారు 800 మెగావాట్ల రెండు యూనిట్ల కంట్రోల్ రూములు సందర్శించి ఉత్పత్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ఉన్న యువ ఇంజనీర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఉత్పత్తి ఉత్పాదకతలో ఎంతో నైపుణ్యంతో పని చేయాలని రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అనంతరం రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ లోని వివిధ యూనిట్లను సందర్శించారు 2600 మెగావాట్ల రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్లోని 500 మెగా వద్ద ఏడవ యూనిట్ కంట్రోల్ రూమ్ సందర్శించారు. అనంతరం సాయంత్రం ఏ డి ఎం బిల్డింగ్ లో రామగుండం తెలంగాణ ప్రాజెక్టుల అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ టి పి సి రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజాన్ పండుగ మేనేజర్లు మోహన్ రెడ్డి సాహ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సి అండ్ ఎం డి పర్యటన విజయవంతం చేయాలని ఆయన కోరినట్టు తెలిసింది. రామగుండం ఎన్టిపిసి లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభమై 40 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కార్యక్రమాలు పై కూడా ఆయన అధికారులతో చర్చించినట్లు సమాచారం సమావేశం అనంతరం అధికారుల సంఘం నాయకులు గుర్తింపు యూనియన్ ఎన్ టి పి సి మజ్దూర్ యూనియన్ యూనియన్ నాయకులతో సమావేశం అయ్యారు. అధికారుల సంఘం అధ్యక్షుడు ఎం జెనాయుడు గుర్తింపు యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటస్వామి ప్రధాన కార్యదర్శి బండారి కనకయ్య తదితరులు పాల్గొన్నారు ద.





# పార్లమెంట్ ఎన్నికల్లో జాగ్రత్తలు తీసుకోవాలి

**- ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చర్యలు జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మార్చి.21/ అక్షరం న్యూస్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు. ఇందులో భాగంగానే జిల్లాతో సరిహద్దు కలిగి ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఏలూరు జిల్లా పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ కార్యాలయం నుండి ఎస్పీ రోహిత్ రాజు తో పాటు ఏలూరు జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి కూడా పాల్గొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున జిల్లాల సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద అధికారుల సమన్వయం పాటిస్తూ ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టేలా ఈ సమావేశంలో చర్చించారు. ఎన్నికల్లో అక్రమంగా నగదు మద్యం సరఫరాను నిరోధించేందుకు 12 ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను, 10 ఇంటర్ డిస్ట్రిక్ట్ బోర్డర్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వర్తించే అధికారులు మరియు సిబ్బంది అప్రమత్తంగా ఉండి 24/7 వాహన తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు చేపడుతున్న అన్ని చర్యలను నిశితంగా పరిశీలిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

సరైన ఆధారాలు లేకుండా ఎవరైనా నగదు మరియు మధ్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తూ పట్టుబడితే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాల్వంచ డిఎస్పీ, జంగారెడ్డిగూడెం డిఎస్పీ మరియు పోలవరం డిఎస్పీ మరియు సరిహద్దు పోలీస్ స్టేషన్ల సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు



**ఓదెల/ పెద్దపల్లి మార్చి 21 (అక్షరం న్యూస్):** గురువారం ఓదెల మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ముద్దసాని వెంకటసాయి కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు రమేష్ సరిత మొ%శీ%దమ్మ కుమారస్వామి క్రాంతి వారి కుటుంబ సభ్యులను అలాగే ఇందుర్తి శంకరమ్మ కుటుంబ సభ్యులు కుమారుడు రామచంద్రం , శంకరయ్య వారి కుటుంబ సభ్యులను పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనో ధైర్యం చెప్పినారు వారి వెంట బోడకుంట శంకర్ తీర్థాల వీరయ్య గడి గోప్పుల సంతోష్ గడి గోప్పుల నరేష్ నాగవల్లి జగదీశ్వర్ తాళ్లపల్లి సునీల్ అసంశెట్టి నాగేష్ చింతం రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పీవీ నర్సింహ్మారావు పశువైద్య విశ్వవిద్యాలయంలో రాష్ట్ర స్థాయి సమావేశం

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 21/ అక్షరం న్యూస్ :** పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం, భారత జాతీయ ఉత్పాదక మండలి ఆధ్వర్యంలో సమగ్ర ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా స్థానిక విస్తరణ విద్య సంస్థ ఆడిటోరియంలో ఒక్కరోజు రాష్ట్ర స్థాయి సమావేశము నిర్వహించారు. సుస్థిర పాడి పశువుల ఉత్పాదకత పెంపొందించడంలో సమగ్ర పశుపోషణ యాజమాన్య పద్ధతులు అనే అంశం పై నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రయోజకులుగా వ్యవహరిస్తారు. ఈకార్యక్రమంలో పీవీ నరసింహారావు పశు వైద్య విశ్వ విద్యాలయం పరిశోధన విద్యార్థులు, అధ్యాపకులు, తెలంగాణ పశు సంవర్ధక శాఖ అధికారులు పాల్గొంటారు. ఈ కార్యక్రమం సుస్థిర పశు ఉత్పాదకత యొక్క వివిధ అంశాలపైన లోతైన మేథోమదనానికి, లోతైన చర్చలకు వేదికగా ఉపయోగపడుతుందని, ఉత్పాదకత సంబంధమైన పశు సంక్షేమం ప్రోత్సహించడానికి అనే అంశాలపైన చర్చ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు ప్రొఫెసర్ సిహెచ్.సత్యనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీవీనరసింహరావు పశు వైద్య విశ్వ విద్యాలయ ఉపకులపతి అధార్ సిన్హా, డా రాజీవ్ రంజన్, డాక్టర్ ఎం.జ్ఞాన ప్రకాష్, విశ్వవిద్యాలయ డీన్ డా టీ.రఘునందన్, డా బి. హేమంత్, ఉదయ కుమార్, పశువైద్య కళాశాల రాజేంద్రనగర్ అసోసియేట్ డీన్, ఇతర శాస్త్రవేత్తలు, పాల్గొన్నారు.

## పాల్వంచ నూతన డిఎస్పీని కలిసిన కొత్వాల



**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మార్చి.21/అక్షరం న్యూస్:** పాల్వంచ పట్టణ నూతన డిఎస్పీ గా బదిలీపై వచ్చిన ఆర్. సతీష్ కుమార్ ను ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు తోపాటు పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం డిఎస్పీ ని ఆయన కార్యాలయంలో శాలువా, బొకే లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, పాల్వంచ మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు బత్తుల వెంకటేశ్వరరావు, పాబోలు నాగేశ్వరరావు, గాజుల సుధాకర్, నవభారత్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## జక్కంపూడి క్రిష్ణమూర్తిని పరామర్శించిన తల్లాడ మండల నాయకులు...



**ఖమ్మం/తల్లాడ మార్చి 21 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలం బిల్లుపాడు గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి క్రి ష్ణమూర్తి గత కొంతకాలంగా అనారోగ్యం తో బాధపడుతూ ఉన్నారు.గురువారం బిల్లుపాడు క్రిష్ణ మూర్తి గారి నివాసం కు తల్లాడ మండల నాయకులు వెళ్లి పరామర్శించినరు.త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమం లో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు,నాయకులు మారెళ్ల. లక్ష్మన్ రావు,ఎక్కిరాల. సుదర్శన్, శీలం. ముత్తా రెడ్డి,పగడాల. నాగార్జున రెడ్డి, ఉప్పెర్ల రామారావు, ఏన్మూర్ మండల కాంగ్రెస్ నాయకులు గుత్తా. వెంకటేశ్వర్లు, టీడీపీ మండల నాయకులు రావూరి. రవిప్రసాద్, దుగ్గినేని వెంకటేశ్వర్లు, వేముల గోవిందు, మొక్క క్రిష్ణార్జున్,పోతురాజు. క్రిష్ణ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బంజారా ఉద్యోగుల సేవా సంఘం డైరీని ఆవిష్కరించిన డిఎంహెచ్ఓ డా.శిరీష



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ మార్చి.21/ అక్షరం న్యూస్:** తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం డైరీని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. జేవీఎల్ .శిరీష ఆవిష్కరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీబి.ఈ.ఎస్ఎస్ జిల్లా ప్రెసిడెంట్ సోమ్లా నాయక ,కార్యదర్శి టి. రమేష్ బాబు హాజరయ్యారు. వీరితో పాటు టీబి.ఈ.ఎస్ఎస్ కార్యవర్గం సభ్యులు ఫార్మసిస్ట్ రామచందర్ ,అజయ్, అమ్మని, సావిత్రి, డిప్యూటీ డేమో. ఫైజ్ మోహిఉద్దీన్, ఏవో మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్తు శాఖ అధికారుల పరామర్శ

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) మార్చి 21 :** విద్యుత్తు షాక్ తో మృతి చెందిన ఆర్టిజన్ కార్మికుడు బర్మ రవి కుటుంబ సభ్యులను విద్యుత్తు శాఖ అధికారులతో పాటు, విద్యుత్తు శాఖ ఉద్యోగుల సంఘం నాయకులు పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా ఎన్పిడిసిఎల్ అపరేషన్ డిఈ నారయణ రెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి ప్రభుత్వంతో పాటు విద్యుత్తు శాఖ పరంగా లభించే ప్రయోజనాలను సకాలంలో అందించడానికి కృషి చేస్తామని అన్నారు. అంత్యక్రియల కోసం విద్యుత్తు శాఖ విభాగం నుండి రూ.20 వేలు మృ తుని కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో ఎడిఈ మనోహర్ రెడ్డి, ఐఎన్టీయుసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీలం ఐలేష్,వీరాంజనేయులు, వేణుగోపాల్, ఎఇలు రాహుల్, రవిందర్, విద్యుత్తు సిబ్బంది వెంకట రెడ్డి, ఉపేందర్, వెంకటయ్య,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# అవిశ్వాస తీర్మానం నెగ్గిన డిప్యూటీ మేయర్ వర్గం






- బీజేఎంసీలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం
- బలనిరూపణలో విజయం సాధించిన డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి వర్గం
- త్వరలోనే మొదటి మహిళ మేయర్ లతా ప్రేమ్ గౌడ్
- మహేందర్ గౌడ్ అవినీతికి పాల్పడ్డాడని ఆయన పైన అవిశ్వాసం పెట్టడం జరిగింది. డిప్యూటీ మేయర్
- కాంగ్రెస్ అధిష్టానం కాంగ్రెస్ కార్పొరేటర్ల పై చర్యలు తీసుకునేనా.?
- న్యాయం గెలిచింది లతా ప్రేమ్ గౌడ్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 21/ అక్షరం న్యూస్ :** గండిపేట్ మండలంలో ఇంత కాలం ఉత్కంఠగా సాగిన బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ అవిశ్వాస తీర్మానానికి గురువారంతో తెరపడింది. కార్పోరేషన్ పరిధిలో మాజీ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ విధానాలను వ్యతిరేకించిన కార్పొరేటర్లందరూ ఓ వర్గంగా ఏర్పడి ఆయనపై అవిశ్వాస తీర్మానానికి పూనుకున్నారు. కార్పోరేషన్ పరిధిలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ ఒంటెద్దు పోకడలతో పోతున్నారనే ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో గత నెల అవిశ్వాస తీర్మానానికి నోటీసు ఇచ్చారు. ఈ నేపథ్యంలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ హై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. దీంతో నాడు హై కోర్టు అవిశ్వాస తీర్మాన ప్రక్రియను తాత్కలికంగా నిలిపివేయాలంటూ స్టే విధించింది. ఎట్టకేలకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్రతో కలిసి ప్రక్రియను నిర్వహించారు. మొదటగా నాలుగో వార్డ్ కార్పొరేటర్ రవీందర్ రెడ్డి, కార్పొరేటర్ షాపురం పుష్ప శ్రీనివాస్‌రెడ్డి ప్రవేశపెట్టారు. దీంతో 16 మంది సభ్యులు ఈ తీర్మాణానికి వారి మద్దతును ప్రకటించారు. ఈ అవిశ్వాస తీర్మానం నెగినట్లుగా ఆర్డీవో వెంకట్ రెడ్డి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ తో కలిసి ప్రకటించారు. కాగా ఓడిపోతామని తెలిసి అవిశ్వాస తీర్మానానికి మేయర్ మహేందర్ గౌడ్ వర్గం హాజరు కాకపోవడం గమనార్హం.

కార్పొరేటర్ లత ప్రేమ్ గౌడ్ మాట్లాడుతూ(మహేందర్ గౌడ్ వొంటేది పోకడలకు పోవడంతో నే విభేదించి అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేశామన్నారు. మహేందర్ గౌడ్ అవినీతిపైన 72 రోజుల నుంచి పోరాటం చేశామన్నారు. అవినీతిపైన ధర్మం గెలిచిందని లతా ప్రేమ్ గౌడ్ అన్నారు. అందర్నీ కలుపుకొని పోయి బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ ను అభివృద్ధి చేస్తామన్నారు.

### త్వరలో నూతన మేయర్ : ఆర్డీవో వెంకటరెడ్డి

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సాధ్యమైనంత త్వరగా నూతనంగా మేయర్ ఎన్నిక ప్రక్రియను నిర్వహించనున్నట్లు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఈ అవిశ్వాస తీర్మాణ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. కార్పొరేటర్ల తీర్మానంతో నూతన మేయర్ ఎన్నిక ఉంటుందని వివరించారు.

# గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌లో కృత్రిమ మేధస్సుపై వర్క్‌షాపు





**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మార్చి 21/ అక్షరం న్యూస్ :** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్‌లో కృత్రిమ మేధస్సుపై గురువారం అంతర్జాతీయ స్కోపింగ్ వర్క్‌షాప్ నిర్వహించారు. రెండు రోజుల పాటు ఈ అంతర్జాతీయ స్కోపింగ్ వర్క్‌షాప్‌ను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణాభివృద్ధి మరియు పంచాయితీ రాజ్‌కు అంకితమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రీసెర్చ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడానికి వర్క్‌షాప్ ఒక వేదికగా పనిచేస్తుందని వక్తలు తెలిపారు. కీనోట్ సెషన్‌లు, ప్యానెల్ చర్చలను కలిగి ఉన్న ఈ వర్క్‌షాప్ వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ఆరోగ్య సంరక్షణ, ప్రాథమిక విద్య, పథకం అమలు, ఆడిట్ ప్రక్రియలు, గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్థిక అంశాలలో ఏఐ అప్లికేషన్‌లతో సహా కీలకమైన నేపథ్య రంగాల్లోకి ప్రవేశించింది. యూఎస్ఏ, బెల్జియం, భారతదేశానికి చెందిన విద్యావేత్తలు, పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు, విధాన నిపుణులతో సహా ప్రఖ్యాత జాతీయ, అంతర్జాతీయ నిపుణులు, ఐఏఎస్ డాక్టర్ చంద్ర శేఖర్ కుమార్, ప్రకాష్ కుమార్, రాజన్, పెంటగ్రామ్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, ప్రొఫెసర్ రాజన్, ట్రిబుల్ ఐటీ హైదరాబాద్, ప్రొఫెసర్, రిజిస్ట్రేటర్, ప్రొఫెసర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# గొల్లల చరిత్ర - సంస్కృతి పుస్తకం ఆవిష్కరించిన బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్

**శేరిలింగంపల్లి మార్చి 21 అక్షరం ప్రతినిధి:** తెలంగాణ యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణలో ఉన్నటువంటి ప్రతి యాదవ ఇంటికి మన పోతరవేని తిరుపతి యాదవ్ రచించిన "గొల్లల చరిత్ర – సంస్కృతి పుస్తకమును ప్రతి ఇంటికి చేరవెయ్యాలనే దృఢ సంకల్పంతో బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ చేతుల మీదుగా "గొల్లల చరిత్ర – సంస్కృతి " పుస్తకమును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో బహుజన రాజ్యాధికారం వస్తుందని బిసి బిడ్డలంతా వారి జాతులను చైతన్య పరుస్తూ ముందుకెళ్లాలని తెలిపారు. యాదవ రాజ్యాధికార సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ చేస్తున్నటువంటి కార్యక్రమం యాదవ జాతికి ఎంతో దోహదపడుతుందని వారు తెలియజేశారు. రచయిత పోతరవేని చాలా శ్రమకోర్చి యాదవుల చరిత్రను నాటినుండి నేటి వరకు యాదవులు అనుసరిస్తున్న సాంప్రదాయాలను, పద్ధతులను ఒక పుస్తక రూపంలో ఆవిష్కరించినదే "గొల్లల చరిత్ర సంస్కృతి". ఇలాంటి పుస్తకం ప్రతి యాదవుని ఇంట్లో ఉండాలని చరిత్ర మనకు తెలిసి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు యాదవులకు గొల్లల చరిత్ర సంస్కృతి పుస్తకమును అందించడం జరిగినది కార్యక్రమంలో పెద్ద రాజుల మధు, అశోక్, ప్రవీణ్, వినయ్ కుమార్, కృష్ణ యాదవ్, శ్యామ్ యాదవ్, మహేష్ యాదవ్, యాదవ్ నాయకులు పాల్గొన్నారు.



# మహిళలకు అండగా షీటీం సేవలు..







- కరీంనగర్ రూరల్ ఏసీపీ వెంకటరమణ

**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 21 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో కరీంనగర్ జిల్లా పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు కరీంనగర్ రూరల్ ఏసిపి వెంకటరమణ ఆద్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు షీ టీమ్ ఉపయోగాలు, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమనికి ఉమెన్స్ షీ టీమ్ సీఐ శ్రీలత హాజరై మాట్లాడుతూ..నేటి కాలంలో బాలికలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఒంటరిగా ప్రయాణిస్తున్న సమయంలో ఏదైనా సమస్యను మౌనంగా భరించకుండా వెంటనే షీ టీమ్ ను సంప్రదించాలని సూచించారు.రూరల్ ఎసిపి వెంకటరమణ మాట్లాడుతూ.... ప్రస్తుత సమాజంలో చిన్న వయసులోనే ప్రేమ అనే ట్రాక్ లో పడి యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారని దాని వలన అటు తల్లిదండ్రులు వారి కుటుంబ సభ్యులు తీవ్రంగా కుంగిపోవాల్సి వస్తుందని దయచేసి విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు.ఎవరైనా మగవారు లైంగికంగా వేధించడం, ఇబ్బంది పెట్టడం, భయపెట్టడం చేస్తుంటే మహిళలు, విద్యార్థినిలు ఆపద సమయంలో డయల్ 100, జిల్లా షీ టీమ్ నెంబర్ 8712670759 ద్వారా ఫిర్యాదు చేసి ధైర్యంగా ముందుకు వచ్చి షీ టీం ని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ సిఐ స్వామి, ఎస్సై చేరాలు, పోలీస్ సిబ్బంది, కళాశాల జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పన చేయాలి





- జిల్లా కలెక్టర్ గౌతమ్

**ఖమ్మం/ తల్లాడ మార్చి 21 (అక్షరంన్యూస్):** ఓటర్లకు, పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌళిక వసతుల కల్పన చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. గురువారం కలెక్టర్ ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని కస్బా బజార్, సుందరయ్య నగర్, ఖాజీపుర, శాంతినగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు సందర్శించి, పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, టాయిలెట్ తదితర అన్ని మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు.

పోలింగ్ కేంద్రాలకు అవసరమున్నచోట పెయింటింగ్ వేయాలని, టాయిలెట్లలో రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు సరిపోను వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. భద్రతాపరంగా చర్యలు తీసుకోవాలని, కాంపౌండ్ వాల్ లేని పోలింగ్ కేంద్రాలకు వెంటనే కాంపౌండ్ వాల్ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ఒకే లోకేషన్ లో ఒకటి కంటే ఎక్కువ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు ఉన్నచోట, క్యూ, రద్దీ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ లో భాగంగా కాంపౌండ్ గోడలపై ఓటరు అవగాహనకు సంబంధించి నినాదాలు వ్రాయించాలన్నారు. భద్రత పరంగా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలకు పాఠశాలను చూడగానే, ఇందులో పోలింగ్ కేంద్రం ఉన్నదనే ప్రత్యేకత కనిపించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంలో మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.

# పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి





- ప్రతి ఫిర్యాదుపై స్పందించాలి...
- ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ.

**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-21(అక్షరం న్యూస్):** ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గురువారం రోజున ఆకస్మిక తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలతో పాటు పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించి,పోలీస్ స్టేషన్ లో గల పెండింగ్ కేసుల వివరాలు తెలుసుకొని త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్ స్టేషన్ కి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా అధికారులు విధులు నిర్వహించాలని బ్లూ కోల్ట్ టీమ్‌లు 24 గంటలపాటు ముమ్మరంగా గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని సూచించారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బందికి పలు సూచనలు చేశారు .

**పారదర్శకంగా విధులు నిర్వర్తించాలి..**

పోలీస్ అధికారులు,సిబ్బంది నిస్పక్షపాతంగా, పారదర్శకంగా విధులు నిర్వర్తించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో గల పోలింగ్ కేంద్రాలను ప్రతి ఒక్కరు విధిగా సందర్శించి ఏమైనా లోటు ఉన్నట్లయితే వెంటనే పై అధికారులకు తెలపాలన్నారు.పోలీస్ సిబ్బందికి కేటాయించిన గ్రామాలను తరచు పర్యటిస్తూ గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు.స్టేషన్ పరిధిలోగల సమస్యాత్మక , సున్నితమైన ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు అక్కడి పరిస్థితులపై ఎప్పటికప్పుడు దృష్టి సారించాలన్నారు.

**చెక్ పోస్టు తనిఖీ..**

లోక్ సభ ఎన్నికల సందర్భంగా ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకట్రావుపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేశారు. సిబ్బంది డ్యూటీ రిజిస్టర్, వాహనాల తనిఖీ రిజిస్టర్ తనిఖీ చేసారు. అనంతరం చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తో మాట్లాడుతూ చెక్ పోస్ట్ వద్ద విధుల్లో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.అక్రమ మద్యం, డబ్బు ,ప్రజలను ప్రలోభాలకు గురి చేసే విలువైన వస్తువుల రవాణాకు అడ్డుకట్ట వేయాలన్నారు.ప్రజలు యాభై వేల కంటే ఎక్కువ నగదు తీసుకవెళ్తే దానికి సంబంధించిన పత్రాలు దగ్గర ఉంచుకోవాలని లేని యెడల సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్పీ వెంట సి.ఐ సదన్ కుమార్, ఎస్.ఐ శేఖర్ రెడ్డి ,సిబ్బంది ఉన్నారు.

# గట్లనర్సింగాపూర్ పాల సంఘం కూల్చే కుట్రలు

- పాల సంఘం జోలికి వస్తే ఊరుకునేది లేదు
- పాల ఉత్పత్తిదారుల కార్యవర్గ సభ్యులు

**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 21 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో పాల ఉత్పత్తిదారుల సంఘం కూల్చేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గ్రామాలలో సర్పంచుల పాలన ముగిసి ప్రత్యేక అధికారుల పాలన రాగానే గ్రామ పంచాయతీ పక్కనే ఉన్న పాల ఉత్పత్తిదారుల సంఘం కూల్చివేయాలని కుట్రలు జరుతున్నాయని వాపోతున్నారు. పాల ఉత్పత్తిదారులు, సంఘం సభ్యులు తెలిపిన వివరాల మేరకు సంఘం భవనం నిర్మాణం 1996 లో అప్పటి ఎమ్మెల్యే ఇనుగాల పెద్దిరెడ్డి ప్రారంభించారు. అప్పటి ప్రభుత్వం స్థలం కేటాయించి, భవనానికి సైతం నిధులు మంజూరు చేసింది. ప్రస్తుతం సుమారు 250 మంది సభ్యులు సంఘంలో ఉన్నారు. కాగా కొందరు తమ స్వార్థంతో పక్కనే నిర్మాణంలో ఉన్న నూతన గ్రామ పంచాయతీ కోసం బోరు బావి పాల సంఘం ముందు వేసి పాల సంఘం లేకుండా చేయాలని గురువారం పాలకేంద్రం ముందు బోరు వేసేందుకు ప్రయత్నించగా, పాల సంఘం సభ్యులు గ్రామస్తులు కొందరు ఇది సరికాదని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కొంతసేపు గందరగోళ పరిస్థితి నెలకొంది. గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ నాయకుడు పాల కేంద్రంను అక్కడ నుండి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నాడని వారు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీకి చెందిన బంజరు దొడ్డికి చెందిన ఒక గుంట స్థలం ఇప్పుడున్న ఎంపీపీ ఆక్రమించి తను నడిచేందుకు ఇటు వైపు దారి చేసుకున్నాడని అది కూడా గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలమని అవసరమైతే ఆ స్థలాన్ని వాడుకోవాలని గ్రామస్తులు మరియు పాల ఉత్పత్తిదారుల సంఘం సభ్యులు అంటున్నారు.గ్రామంలో ఇలాంటి కుట్రలు జరుగుతున్నాయని తెలిసిన గ్రామస్తులు ప్రత్యేక అధికారికి గ్రామపంచాయతీకి సంబంధించిన ఆస్తులను కాపాడాలని వినతి పత్రం కూడా ఇచ్చారు.పాల ఉత్పత్తిదారుల సంఘమునకు గత 30 సంవత్సరాల క్రితం గత టిడిపి ప్రభుత్వ హాయంలో స్థలం కేటాయించి గ్రామపంచాయతీ నిర్మాణం చేయగా అప్పటి నుండి నేటి వరకు అలాగే వాడుకుంటున్నారని ఈ సంఘంలో 2005 మంది సభ్యులు ఉన్నారని దీనిని తొలగించే ప్రయత్నం చేయకూడదని గ్రామస్తులు అంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం అధ్యక్షులు బరిగే భాస్కర్, బోనగిరి శ్రీధర్, రమేష్, బరిగ రాజయ్య, సంఘ ఐలయ్య, ఇస్లావత్ రతి తదితరులు పాల్గొన్నారు.




# సెల్ ఫోన్‌లో రకరకాల మోసాలు..

- సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జ్యోతి నగర్ మార్చి 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైమ్ పోలీసులు వెహికల్ గురువారం ఎన్టి టి పి సి వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. గురువారం ఎన్ టి పి సి టెంపరరీ టౌన్ షిప్ రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం వద్ద స్థానిక ప్రజలకు సైబర్ మోసాలకు పాల్పడుతున్న విధానాలను క్రైమ్ విభాగం పోలీసులు శ్రీనివాస్ శంకర్,కుమారు వివరించారు. అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్స్ లకు మోసపోవద్దని, అదేవిధంగా వివిధ కారణాలతో ఓటిపి ఆధార్ నంబర్లు అడుగుతే ఎట్టి పరిస్థితుల్లో కూడా వారికి అందజేయకూడదని అన్నారు, ఈ సందర్భంగా రామగుండం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ భీమ్ సింగ్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాలు అరికట్టగలుగుతామని మోసగాళ్లు వివిధ రకాల స్కీముల పేరిట ప్రజలను మోసాల గురి చేస్తున్నారని అన్నారు వీటిని అరికట్టేందుకు సెల్ ఫోన్ వినియోగంలో అపరిచిత వ్యక్తులు, మెసేజ్ల కు స్పందించకూడదని అన్నారు, ఈ కార్యక్రమంలో క్రైమ్ విభాగం పోలీసులు సతీష్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు




## పోలింగ్ బూత్ లను పరిశీలించిన ఎస్సై చేరాలు



**కరీంనగర్, తిమ్మాపూర్ మార్చి 21 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలింగ్ బూత్ లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి ఆదేశాల మేరకు స్థానిక ఎస్సై చేరాలు పరిశీలించారు.ఎన్నికల సమయంలో శాంతి భద్రతకు విఘాతం కలిగించరాదని ఆయన పేర్కొన్నారు.పోలింగ్ కేంద్రాలకు రహదారి సౌకర్యం అనువుగా ఉన్నదీ లేనిది పరిశీలించారు.ఎన్నికల సందర్భంగా ప్రత్యేక నిఘా ఉందన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**రాజన్నసిరిసిల్ల/గంభీరావుపేట/మార్చ్21(అక్షరన్యూస్) :** గంభీరావుపేటమండల.సముద్ర లింగాపూర్ గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు.ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం సముద్ర లింగాపూర్ గ్రామమములో ట్రాక్టర్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక తరలిస్తుడంతో పోలీసు సిబ్బంది పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ట్రాక్టర్ యజమాని పై కేసు నమోదు చేసి ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## పరబ్రహ్మామూర్తి ఆకస్మిక మరణం తీరని లోటు



**రాజన్న సిరిసిల్ల/ మార్చి- 21 (అక్షరం న్యూస్):**(ఉపాధ్యాయ లోకానికి తీరని లోటు కుసుమ రామయ్య జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శివానగర్ సిరిసిల్లలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేసి బదిలీపై దుర్వేడు పాఠశాలకు వెళ్లిన ఎన్. వి. పరబ్రహ్మమూర్తి గురువారం ఉదయం 3 గంటలకు గుండెపోటు తో కరీంనగర్ లో మరణించారు. శివనగర్ పాఠశాలలో 10 సంవత్సరాలుగా పనిచేసే పాఠశాల సర్వతో ముఖ అభివృద్ధికి తోడ్పడిన ఒక గొప్ప వ్యక్తిగా ఉపాధ్యాయులు కొనియాడారు. 30 సంవత్సరాల పైబడిగా సర్వీస్ పూర్తి చేసి అందరితో ఆత్మీయంగా ఉన్న వ్యక్తి మరణించడం పాఠశాలకు తీరని లోటుగా భావిస్తున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాల బలోపేతంకు అవిరాళంగా కృషి చేసిన ఒక గొప్ప వ్యక్తికి వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు మల్లారపు పురుషోత్తం, ఉపాధ్యాయులు, పాకాల శంకర్ గౌడ్,రవీందర్, కుమ్మరి మల్లేశం, గోవిందరావు, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశం, సమ్మయ్య, సంధ్యారాణి, పాఠశాల విద్యార్థులు వారి సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు.

## ఎన్‌టిపిసిలో గ్రాట్యు ప్రమోషన్ల రద్దుతో అధికార వర్గాల్లో అసంతృప్తి ఆవేదన

**జ్యోతి నగర్ మార్చ్ 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** ఎన్టిపిసి, పవర్ గ్రిడ్ ఆఫ్ ఇండియా తో పాటు పలు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల కు చెందిన అధికారుల కు పదవీ విరమణ ముందు ఒక నెల రోజుల కోసం అర్హత ఉన్న వారికి ఇచ్చే గ్రాట్యు ప్రమోషన్ల ను రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ ప్రకటించడం పట్ల ఎన్టిపిసి సహా ఇతర పరిశ్రమల అధికార వర్గాలు తీవ్ర అసంతృప్తికి గురవుతున్నారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో వివిధ గ్రేడ్లలో కొనసాగుతున్న అధికారులకు పదవి విరమణ కు కొంతకాలమందు గౌరవప్రదంగా అందించే పదోన్నతి ను ఇకనుండి రద్దు చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి మూడు రోజుల క్రితం ప్రకటించినట్టు తెలిసింది. ప్రకటించడం పట్ల అధికార సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలైన ఎన్ టి పి సి, పవర్ గ్రిడ్ ఆఫ్ ఇండియా, ఎన్ హెచ్ పి సి, ఆర్ఈ ఎల్, తో పాటు మరో 4 ప్రభుత్వ రంగ సంస్థల్లో గ్రాటీస్ రద్దు చేశారని అన్నారు, అధికారులకు సకాలంలో ప్రమోషన్లలో జాప్యం జరిగితే పదవీ విరమణ ముందు గౌరవప్రదంగా అందించే పదోన్నతిని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం సరి అయింది కాదని పలువురు అధికారులు అంటున్నారు.

## బెల్ట్ షాప్‌లపై పోలీసులు దాడులు




**రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/మార్చి-21(అక్షరం న్యూస్):** బముస్తాబాద్ మండలంలోని గూడెం గ్రామంలో మూడు బెల్ట్ షాప్ లపై ముస్తాబాద్ ఎస్ ఐ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం దాడులు నిర్వహించారు. వారి వద్ద నుండి రు 47 600 విలువ గల మద్యం ను స్వాధీన పర్చుకొని కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు వారు తెలిపారు. అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్ ఐ హెచ్చరించారు.

## భువనగిరి ఎంపీ టికెట్ తీన్మార్ మల్లన్నకు ఇవ్వాలి

- గ్రామ కాంగ్రెస్ నాయకులు సామల వెంకటేష్...



**మహబూబాబాద్/కేసముద్రం/మార్చి 21/అక్షరం న్యూస్:** తీన్మార్ మల్లన్న అలియాస్ చింత పండు నవీన్ కుమార్ కు కాంగ్రెస్ నుంచి భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని మహమూద్ పట్నం గ్రామ కాంగ్రెస్ నాయకులు,తీన్మార్ మల్లన్న అభిమాని సామల వెంకటేష్ కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు.ఈ సందర్భంగా గురువారం నాడు పత్రిక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు.. దేశ,రాష్ట్రవ్యాప్తంగా అనుకూల పవనాలున్నాయని,ఈసారి కాంగ్రెస్ తరపున తీన్మార్ మల్లన్నకు భువనగిరి లోక్ సభ టికెట్ ఇస్తే గెలిచి తీరుతాడని ధీమా వ్యక్తం చేశారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలో తీన్మార్ మల్లన్నకు మాస్ ఫాలోయింగ్ ఉందని,అందువల్ల కాంగ్రెస్ అధిష్టానం ఈసారి తనకు పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలన్నారు.తీన్మార్ మల్లన్న చాలా సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై,గత బిఆర్ఎస్ వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటాలు చేశాడని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గడీలను బద్దలు కొట్టగలిగాడని,మునుముందు బిఆర్ఎస్ ను భూస్థాపితం చేయడానికి మల్లన్న కు ఒక బాధ్యతయుతమైన పదవి ఉంటే బాగుంటుందని పేర్కొన్నారు.కాబట్టి ఏఐసీసీ దేశ రాష్ట్ర అగ్రనేతలు తీన్మార్ మల్లన్నకు ఎంపీ టికెట్ను కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

## ఎంపీ నామ చొరవతో క్యాన్సర్ బాధితునికి రూ.3 లక్షల ఆర్థిక సాయం మంజూరు

- నామకు బాధిత కుటుంబం కృతజ్ఞతలు..



**ఖమ్మం/ తల్లాడ మార్చి 21( అక్షరంన్యూస్):** బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో క్యాన్సర్ బాధితునికి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి రూ. 3లక్షల ఆర్థిక సాయం మంజూరైంది. ఈ మేరకు పీఎంవో నుంచి ఎంపీ నామకు లేఖ అందింది. వివరాల్లోకి వెళితే.. వైరా మండలం సోమవారం సుందరయ్య నగర్ కు చెందిన కట్ల శ్రీకాంత్ కుమారుడు కట్ల ధృవంశ్ క్యాన్సర్ తో బాధ పడుతూ , సికింద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నాడు. మెరుగైన చికిత్స కోసం పెద్ద మొత్తం లో డబ్బు అవసరం కావడంతో బాధితుడు ఎంపీ నామ నాగేశ్వరరావు ను కలిసి, తన ఆర్థిక పరిస్థితి వివరించి, ఆర్థిక సాయం కావాలని కోరగా నామ వెంటనే స్పందించి ప్రధానమంత్రి కార్యాలయంతో మాట్లాడి, మెరుగైన చికిత్స కోసం బాధితునికి రూ. 3 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత అమౌంట్ ను పీఎంవో నుంచి నేరుగా ఆస్పత్రికి బదిలీ చేశారు. ఈ డబ్బుతో మెరుగైన చికిత్స చేయించుకుని, త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబం నామ నాగేశ్వరరావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## మోడీకి అందిన ఎంపీ నామ లేఖ..

- యన్‌టీఆర్‌కు భారత రత్న ఇవ్వాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఎంపీ నామ నాగేశ్వరరావు లేఖ

**ఖమ్మం /తల్లాడ మార్చి 21 (అక్షరంన్యూస్):** భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్న అవార్డును దివంగత ప్రముఖ సినీ నటుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావుకు ప్రకటించి, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలవాలని కోరుతూ ఇటీవల బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రాసి లేఖను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ స్వీకరించినట్లు ఎంపీ నామకు తిరుగు సమాధానం అందింది. ఈ మేరకు ఎంపీ నామకు ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యేకించి లేఖ అందింది. ఎన్టీఆర్ కు భారత రత్న అవార్డ్ రావాలన్నది దేశ ప్రజల కోరిక అని, హృదయ పూర్వక భావన అని ఇటీవల మోడీకి రాసిన లేఖలో నామ కోరిన సంగతి తెలిసిందే. భారతీయ సినిమా రంగం తో పాటు మన దేశంలోని సామాజిక-రాజకీయ రంగాలలో విశిష్ట సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి అయిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్ ) పేరును భారతరత్న అవార్డుకు సిఫార్సు చేయాలని లేఖ లో నామ పేర్కొన్నారు.

## బసవమ్మకు నివాళులర్పించిన మల్లికార్జున్ రావు, జోసెఫ్..



**ఖమ్మం /తల్లాడ మార్చి 21 (అక్షరంన్యూస్):** తల్లాడ మండల అన్నారుగూడెం గ్రామానికి చెందిన కొత్తపల్లి బసవమ్మ(70)సం" గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపిటిసి తాళ్ల జోసెఫ్ ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో స్థానికులు ఉన్నారు.

## బీటీ రోడ్డు పనుల పట్ల జాప్యం తగదు



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ), మార్చి 21:** మండలంలోని మండేలగూడెం నుండి పోతరాజుతండా వరకు జరుగుతున్న బీటీ రోడ్డు పనుల పట్ల కాంట్రాక్టర్ జాప్యం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేస్తు మండేలగూడెం గ్రామస్థులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. బీటీ రోడ్డు పనులను సకాలంలో పూర్తి చేయడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని. కంకర పోసి వదిలి వేయడంతో ఇ రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ ఉప సర్పంచ్ పుప్పాల వేణుకుమార్ ఆవేదన వ్యక్తం నిచేశారు. బీటీ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గాదె సిద్దేశ్వర్. తోట నరేష్ పొన్నాల అంజనేయులు, మెతుకు సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్



**హనుమకొండ/భీమదేవరపల్లి/మార్చి 21 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో నాటు సారా విక్రయ కేంద్రాలపై కాజీపేట ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా వడ్డెర కాలనీకి చెందిన రాజయ్య అనే వ్యక్తి నుంచి నాలుగు లీటర్ల నాటు సారా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు సీఐ తెలిపారు. కాలనీలో కొందరు గుడుంబా వ్యాపారం చేస్తున్నారని త్వరలోనే వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారా నియంత్రణలో భాగంగా వారం క్రితం గుడంబా అమ్ముతూ పట్టుబడ్డ గొల్లెన రజిత అనే మహిళను రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. సదురు మహిళ గతంలో తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసిన తిరిగి, నాటు సారా అమ్మకాలు చేస్తుండడంతో ఆమె పై బ్రీచ్ కేసు నమోదైందన్నారు. ఎవరైనా నాటు సారా అమ్మిన, కొనుగోలు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ తిరుపతి, ఖలీల్ కోటి, లాలయ్య, వీరమల్లు, రషీద్, అయూబ్, వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**ఖమ్మం/తల్లాడ మార్చి 21 (అక్షరంన్యూస్):** పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా స్థానిక పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా పోలీస్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ... ముందు జాగ్రత్తగా హిస్టరి షీటర్లు, చెడు నడత కలిగిన రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు నిఘా పెట్టాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే అదుపులోకి తీసుకుని బైండోవర్ చేయలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. నేరాలకు పాల్పడకుండా రౌడీషీటర్లకు కౌన్సిలింగ్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు జారీ చేయాలని సూచించారు. అక్రమ నగదు, మద్యం, ప్రలోభాల నియంత్రణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 12 ఎఫ్ఎస్టి, 15 ఎస్ఎస్టి, 2 ఇంటిగ్రేటెడ్ ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 10 ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు, 8 ఇంటర్ డిస్ట్రిక్ట్ చెక్ పోస్టులలో 24%ఇ%7 నిఘా ఉండాలన్నారు. అదేవిధంగా సాధారణ ప్రజలు, ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. క్రిటికల్, వల్నరబుల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపులో ఎన్నికల మార్గదర్శకాల పాటించాలని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో పోలీసు శాఖ కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటోందని, ఇందులో భాగంగా ఆయుధాల లైసెన్స్ కలిగి ఉన్నవారు వెంటనే వాటిని స్థానిక పోలీసు స్టేషన్లలో డిపాజిట్ చేయాలని సూచించారు. గత ఎన్నికలలో




నమోదు అయిన కేసులు, చార్జీషీట్ దాఖలు, తుది నివేదికను ఈ సందర్భంగా పరిశీలించారు. సి-విజిల్ అప్లికేషన్స్ పై విస్తృత ప్రచారం చేయాలని,యువతతో సమావేశాలు నిర్వహించి సి-విజిల్ వినియోగంపై అవగాహన కల్పించాలన్నారు. ఎన్నికల ప్రక్రియను కేంద్ర ఎన్నికల కమిషన్ నిశితంగా పరిశీలిస్తోందని, ఎలాంటి లోపాలకు తావు లేకుండా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు పాటిస్తూ సమర్థవంతంగా విధుల నిర్వహించాని ఆదేశించారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో పోలీస్ విధులు సులభతరం చేయడంతో పాటు మెరుగైన పోలీసింగ్, జవాబుదారీతనం పెంపొందించేందుకు పోలీస్ స్టేషన్ పరిధిని మూడు నుండి నాలుగు సెక్టార్లగా విభజించి ఎస్సై/ఏఎస్సై/ హెడ్ కానిస్టేబుల్ కు భాధ్యతలు అప్పగించేందుకు వీలుగా మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసిపి అవినాష్ కుమార్ పాల్గొన్నారు.

## పోలీస్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్...





**ఖమ్మం/ తల్లాడ మార్చి 21 (అక్షరంన్యూస్):** ట్రైనీ కానిస్టేబుళ్ల వృత్తి నైపుణ్యాన్ని మరింత పెంపొందించేందుకు తొమ్మిది నెలల శిక్షణ చాల కీలకమైనదని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. గురువారం పోలీస్ శిక్షణ కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సందర్శించారు. శిక్షణలో భాగంగా ఫైరింగ్ రేంజ్ నందు సిబ్బందికి ఇస్తున్న ఫైరింగ్ ప్రాక్టీస్ శిక్షణను పోలీస్ కమిషనర్ దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు మీరంతా సుదీర్ఘ కాలంపాటు సగర్వంగా అందించబోయే సేవలకు శిక్షణ చాల కీలకమైనదని అన్నారు. ఇందుకోసం కావల్సిన శక్తి సామర్థ్యాలను, నిబద్ధతను శిక్షణలో మేము మీకు నేర్పిస్తామని, మీ లక్ష్యాలను నెరవేర్చుకోవడానికి అంకితభావంతో ముందుకు వెళ్తూ..పోలీసు శాఖకు పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తారని విశ్వసిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపి గణేష్, ఏసీపీ రవి, ఏఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ లు తిరుపతి, అప్పలనాయుడు, నాగులమీరా పాల్గొన్నారు.

## ప్రపంచ జల దినోత్సవ (శాంతి కోసం నీరు) గోడ పత్రిక ఆవిష్కరణ

- ఫ్రెండ్స్ వెల్ఫేర్ కన్వీనర్ రామస్వామి యాదవ్

**శేరిలింగంపల్లి మార్చి 21 అక్షరం ప్రతినిధి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సౌజన్యంతో కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో నీటి యొక్క ప్రాముఖ్యత నీరు వృథా కాకుండా కలుషితం కాకుండా చూడటంపై అవగాహన పెంపొందించే విషయాలను వివరించే గోడ పత్రిక ను హైదరాబాద్ మెట్రో వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ (హెచ్ఎం డబ్ల్యూఎస్ %డ% ఎస్ బి) 15వ డివిజన్ జనరల్ మేనేజర్ రాజశేఖర్ వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచ వ్యాప్తంగా మార్చి 22వ తారీఖునాడు ఐక్యరాజ్యసమితి వారి సూచనల మేరకు 'ప్రపంచ నీటి దినోత్సవాన్ని' నిర్వహించుకొనుచున్నాము. దీని యొక్క ప్రధాన ఉద్దేశ్యం నీటి ప్రాముఖ్యతను గురించి అవగాహన కల్పించడం మరియు నీటి సంరక్షణ గురించి తెలియజేయటమే అని అన్నారు. ప్రతి సంవత్సరం ఒక నినాదంతో ఈ పండుగ నిర్వహించుకొనుచున్నాము. ఈ సంవత్సరం ' బిశాంతి కోసం నీరు'బి అనే నినాదంతో నిర్వహించుకొనుచున్నాము. ఈ సృష్టిలో సకల జీవరాసులకు గాలి తరువాత నీరే ప్రధానమైనది అని అన్నారు. ఈ భూగోళము పైని సృష్టిలో ఉన్న నీటి వనరులలో 99 శాతం ఉప్పునీరే. ఇందులో 97 శాతం సముద్రాలలో ఉండగా మిగతా నీరు నదులు, చెరువులలో ఉన్నది. త్రాగేందుకు ఉపయోగపడే జలము కేవలం 1 శాతం మాత్రమే. అందులో 0.86 శాతం చెరువులు, 0.02 శాతం నదులలో, మిగతా 0.12 శాతం భూగర్భ జలాలు గా ఉన్నది. ప్రపంచ వ్యాప్తంగా కేవలం 0.3 శాతం నీరు మాత్రమే ఉపయోగపడే విధంగా ఉన్నది. ఈ కొద్ది పాటి వనరులే ప్రపంచ వ్యాప్తంగా ఉన్న 700 కోట్ల పైచిలుకు గల జనాభా యొక్క దాహన్ని ఇతర అవసరాలు తీరుస్తున్నాయి. ప్రపంచ నాగరికతలు నదీ తీరాలు, నీటి వనరుల



సమీప ప్రాంతాలలోనే విలసిల్లాయి. జీవము నీటితోనే మొదలయింది. అంతేకాకుండా ప్రపంచానికి ఆహారోత్పత్తులను ఉత్పత్తి చేయడానికి కూడా నీరు చాలా అవసరం. ప్రకృతి అంతా నీటితోనే నడుస్తుంది. అభివృద్ధి జరగాలంటే నీటి వనరులు కావాలి. జీవ వైవిధ్య రక్షణ, జీవం నీటితోనే సాధ్యమవుతుంది. ఇన్ని తెలిసినా నీటిని వృథా చేస్తూ, కలుషితం చేసి విషతుల్యంగా మార్చేస్తున్నాము. ప్రపంచంలో కోట్లాదిమంది త్రాగడానికి నీరు లేక దాహంతో అల్లాడి పోతుంటే నీటిని వృథాగా నేలపాలు చేస్తున్నాం. నీటి వనరులను వ్యర్థాలతో కలుషితం చేసి త్రాగడానికి వీలు లేని విధంగా తయారు చేస్తున్నాం. ప్రపంచంలో పరిశుభ్రమైన నీరు అందక, అనారోగ్యం పాలై వేలాదిమంది చనిపోతున్నారు. ముఖ్యంగా భారతదేశంలో ప్రతి మానవునికి గ్రామాలు చిన్న పట్టణాలలో రోజుకు 130 లీటర్లు, నగరాలలో 150 లీటర్లు త్రాగడానికి, స్నానానికి, వంటకు ఇత్యాది గృహ అవసరాలకు కనీసంగా కావలసి వస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ మారబోయిన సదానంద్ యాదవ్, సభ్యులు పాలం శ్రీను, వెంకటేశ్వర్లు, రఘునాథరావు, రావు, జిల్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలోని డిఎవి పరీక్ష కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

- పది పరీక్షల్లో ఏదైనా పొరపాట్లు జరిగిన యెడల కఠిన చర్యలు తప్పవు
జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ /మార్చి.21/ అక్షరం న్యూస్:** పదవ తరగతి పరీక్షల నిర్వహణలో భాగంగా మౌలిక వసతులు సరిగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. గురువారం పాల్వంచ కేటీపీఎస్ డిఏవి మోడల్ స్కూల్ లో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల కేంద్రంను ఆకస్మికంగా సందర్శించి పరీక్ష వ్రాయు విధానము సరళిని పరిశీలించారు. పరీక్షకు హాజరైన విద్యార్థుల జిల్లా కలెక్టర్ చీఫ్ సూపరింటెండెంట్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మాస్ కాపీలు జరగకుండా బాధ్యులు పర్యవేక్షించాలని ఇన్విజిలేటర్స్ ను ఆదేశించారు. ఇన్విజిలేటర్స్ ఎటువంటి పొరపాట్లుకు తావు లేకుండా విధులు నిర్వహించాలని, ఏదైనా పొరపాట్లు జరిగిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థులకు కల్పించే మౌలిక సదుపాయాలు పరిశీలించారు. పరీక్ష హాల్లో నిరంతర విద్యుత్ సరఫరా, ఫ్యాన్లు, వెలుతురు మరియు త్రాగునీరు అందుబాటులో ఉండాలన్నారు. పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలు సెల్ ఫోన్లు అనుమతించరాదని, పరీక్ష కేంద్రం సమీపంలో ఇటువంటి జిరాక్స్ సెంటర్లు ఉండరాదని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ప్రతిష్టంగా అమలు పరచాలని, సంబంధిత పోలీసు అధికారులను కలెక్టర్ సూచించారు. ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఏ ఒక్కరూ కూడా సెల్ ఫోన్ తో పరీక్ష కేంద్రంలోకి రాకూడదని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట కొత్తగూడెం ఆర్డీఓ మధు,



పాల్వంచ తహసీల్దార్ జి.వివేక్ మరియు పాల్వంచ మునిసిపల్ కమిషనర్ స్వామి తదితర అధికారులు



పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609